అర్జీల పరిష్కారంలో అలసత్వం వద్దు
సీఆర్డీఏ గ్రీవెన్స్‌కు 36 వినతులు


రైతుల సమస్యలు తెలుసుకుంటున్న సీఆర్డీఏ అదనపు కమిషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్‌చంద్

తుళ్లూరు, న్యూస్‌టుడే: ప్రజా రాజధాని అమరావతి నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతుల సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించవద్దని సీఆర్డీఏ అదనపు కమిషనర్ జి.సూర్య సాయి ప్రవీణ్ చంద్ అధికారులకు సూచించారు. శుక్రవారం తుళ్లూరులోని ప్రాంతీయ సీఆర్డీఏ కార్యాలయంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో రైతులు, రైతు కూలీల నుంచి అర్జీలు స్వీకరించి సమస్యలు తెలుసుకున్నారు. తుళ్లూరు మండలంలోని లంక, అసైన్డ్ భూములపై వచ్చిన ఫిర్యాదులపై ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు. రైతులు ఇచ్చిన వినతుల్లో చాలా వరకు అక్కడికక్కడే పరిష్కరించారు. అమరావతిలో భూమి వ్యవహారాలకు సంబంధించి 33, అభివృద్ధి ప్రమోషన్ 1, సామాజిక సంక్షేమం 1, ఇన్‌ఫ్రా 1 చొప్పున మొత్తం 36 అర్జీలు వచ్చాయి. సీఆర్డీఏ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జి.రవీందర్, ఎం.శేషిరెడ్డి, కె.ఎస్.భాగ్యరేఖ, జి.భీమారావు, కె.స్వర్ణమేరి, జీ.ఆర్.ఎం నోడల్ అధికారి పి.జయశ్రీ, సీఆర్డీఏ డీసీడీఓ బొర్రా శ్రీనివాసరావు, తహసీల్దార్లు, సిబ్బంది పాల్గొన్నారు.

తెదేపా జిల్లా మహానాడు రేపు


విద్యుద్దీపాలంకరణలో తెదేపా జిల్లా కార్యాలయం

పట్టాభిపురం, న్యూస్‌టుడే: తెలుగుదేశం ఆదివారం నిర్వహించనున్న జిల్లా మహానాడు వేడుకకు జిల్లా పార్టీ కార్యాలయం ముస్తాబైంది. విద్యుద్దీపాలతో అందంగా అలంకరించారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు తెనాలి శ్రావణ్‌కుమార్ అధ్యక్షతన జరిగే జిల్లా మహానాడుకు కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపల్ ఛైర్మన్లు, జడ్పీ ఛైర్‌పర్సన్, జడ్పీటీసీలు, ఎంపీటీసీ సభ్యులు, కార్పొరేటర్లు, రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొంటారు. ఏర్పాట్లను జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి కంచర్ల శివరామయ్య, ట్రాఫిక్ డీఎస్పీ, పోలీసులు పరిశీలించారు.

ఇదేం చెత్త పని?
సేకరణ, తరలింపులో దారుణమైన నిర్లక్ష్యం

ఈనాడు - అమరావతి
న్యూస్‌టుడే-నగరపాలక సంస్థ (గుంటూరు)

పది లక్షల జనాభా నివసిస్తున్న గుంటూరు నగరంలో కొన్ని ప్రాంతాల్లో చెత్త రోజుల తరబడి పేరుకుపోతోంది. రోజుకు దాదాపు 485 టన్నుల చెత్త వస్తుండగా.. పూర్తి స్థాయిలో డంపింగ్‌యార్డుకు తరలించడం లేదు. ఇళ్ల నుంచి సేకరణలోనూ జాప్యం చోటుచేసుకుంటోంది. ఫలితంగా కొన్నిచోట్ల కుప్పలుతెప్పలుగా పేరుకుపోతోంది. వీటిని కుక్కలు, ఇతర జంతువులు చెల్లాచెదురు చేయడంతో వర్షాలకు కుళ్లిపోయి దుర్వాసన వస్తోంది. కొంత మంది ఇళ్ల యజమానులు తెల్లవారుజామునే సమీపంలోని ఖాళీ ప్రదేశాల్లో చెత్త పారబోస్తున్నారు. చాలామంది దుకాణాల యజమానులు సైతం రాత్రి వేళల్లో ఇదే పని చేస్తున్నారు. కార్మికులు సేకరించేందుకు రాని రోజుల్లో జనం ప్లాస్టిక్ కవర్లలో చెత్తను సమీప ప్రాంతాల్లో పడేస్తున్నారు. క్షేత్రస్థాయి పరిస్థితిని పరిశీలించాల్సిన శానిటరీ ఇన్‌స్పెక్టర్లలో కొందరు విధులను సక్రమంగా నిర్వహించడం లేదు. ఇళ్ల నుంచి చెత్త సేకరించాక.. పుష్‌కార్ట్‌లో వీధి చివర ఉన్న బిన్‌ల్లోంచి తీసి ట్రాక్టర్ల ద్వారా తరలించాల్సి ఉంది. ఇవి సకాలంలో రావడం లేదు. వివిధ కారణాలతో ఒక్కో రోజు శుభ్రం చేయడం లేదు. దీంతో పరిసరాలు దారుణంగా తయారవుతున్నాయి.


ఆటోనగర్‌లో పేరుకుపోయిన చెత్త


ఫ్రూట్ మార్కెట్‌లో ఇదీ పరిస్థితి

గుంటూరు నగరంలో ఇళ్లు: 2,79,019
రోజువారీ చెత్త సేకరణ: 2,76,019 ఇళ్ల నుంచి
నిత్యం వచ్చే చెత్త: 485 టన్నులు
(తడి: 234 టన్నులు పొడి : 250 టన్నులు ప్రమాదకరమైంది: 1 టన్ను)

ఇలా చేస్తే..
✦ ఇంటింటి నుంచి చెత్త సేకరణ పక్కాగా చేపట్టాలి. సేకరించాక నిర్దేశిత ప్రాంతంలో నిల్వ చేయడం, అక్కడి నుంచి ట్రాన్సిట్ కేంద్రానికి తరలించేలా చూడాలి. ✦ శానిటరీ సూపర్‌వైజర్లు, ఇన్‌స్పెక్టర్లు వారికి కేటాయించిన డివిజన్లలో రోజూ నిశిత పరిశీలన చేయాలి. ✦ రోజువారీ సగటు సేకరణ లెక్క తీసి అందుకు తగ్గట్టుగా కార్మికులను కేటాయించాలి. ✦ వార్డు నుంచి ట్రాన్సిట్ కేంద్రానికి చెత్త తరలించాక.. బరువు లెక్కించి ఆయా ప్రాంతాల నుంచి నిర్దేశించిన మొత్తంలో వస్తోందా? లేదా? పరిశీలించాలి. తేడాలుంటే కారణాలు గుర్తించి వెంటనే సరిదిద్దాలి.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
రజక కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు రజక కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు' పెళ్లిపందిరి.. రజక / చాకలి కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. గుంటూరు ఈనాడు కార్యాలయం (9వ లైన్, పోలీస్ స్టేషన్ ఎదురుగా, అరండల్‌పేట)లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్నవారు, సంబంధిత కుటుంబీకులు **నేడు, రేపు (2025, మే 24, 25 తేదీల్లో)** ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.
☛ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లలో సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపొచ్చు.

మరిన్ని వివరాలకు **95501 28306, 80080 01686** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

స్మార్ట్ గ్రామంగా నారాకోడూరు


నారాకోడూరు సచివాలయాన్ని పరిశీలిస్తున్న కేంద్ర బృందం సభ్యులు

నారాకోడూరు(చేబ్రోలు), న్యూస్‌టుడే: జాతీయ స్థాయిలో సమృద్ధి విలేజ్‌గా నారాకోడూరు గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. దీంట్లో భాగంగా గ్రామ అవసరాలకు తగ్గట్టు అన్ని శాఖల ద్వారా స్మార్ట్ గ్రామంగా మార్చేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు కేంద్ర బృందం శుక్రవారం నారాకోడూరులో పర్యటించింది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్య, వైద్యం, వ్యవసాయ శాఖ, ప్రాథమిక వ్యవసాయ సొసైటీ, గ్రామ సచివాలయాల ద్వారా అందుతున్న సేవలను స్థానికులను, అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్వయం సహాయక సంఘాల పనితీరును పరిశీలించారు. అనంతరం గ్రామ సచివాలయాన్ని, వేజండ్ల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయాన్ని సందర్శించారు. కార్యక్రమంలో కేంద్ర బృంద సభ్యులు పీవీ ప్రవీణ్, కేఎస్ నేల్తా, అతిక్యూ అహ్మద్, ఆరాధ్య స్లామ్‌తో పాటు స్థానిక అధికారులు తహసీల్దార్ శ్రీనివాసశర్మ, జిల్లా ఉప వైద్యాధికారి అన్నపూర్ణ, తెనాలి ఉప విద్యా శాఖాధికారి శాంత కుమారి, పొన్నూరు ఏడీఏ రామకోటేశ్వరి, ఎంపీడీవో ఉమాదేవి, ఈవోపీఆర్డీ ఉషారాణి, ఏపీఎం శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ముఖం చూపిస్తే.. నగదు చేతికి
గ్రామీణ బ్యాంకులో సరికొత్త యంత్రాలు


ఏపీజీబీ ఫేస్ పే మిషన్

ఈనాడు - అమరావతి

ఏటీఎం యంత్రాలు... మొబైల్ అప్లికేషన్స్ ఇలా ఎన్ని అందుబాటులోకి వచ్చినా.. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలు పొందడానికి ఖాతాదారులు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. బ్యాంకుల వద్ద డబ్బులు తీసుకోవడానికి వరుసలో నిలబడాల్సిన పరిస్థితి. ప్రభుత్వ పథకాల నిధులు విడుదలైనప్పుడు విపరీతమైన రద్దీ ఉంటోంది. దీన్ని నివారించేందుకు ఏపీ గ్రామీణ బ్యాంకు ఫేస్ పే పేరుతో ఓ యంత్రాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. రెండు నిమిషాల్లోపే ఖాతాదారులు బ్యాంకు నుంచి డబ్బు తీసుకెళ్లొచ్చు.

పాస్‌బుక్ లేకపోయినా....
☛ ఖాతాదారులు బ్యాంకుకెళ్లి దరఖాస్తు నింపి, కౌంటరులో ఇచ్చాక డబ్బులు తీసుకునేందుకు 15 నిమిషాలకుపైగానే సమయం పడుతోంది. నిరక్షరాస్యులైతే మరొకరితో దరఖాస్తు పూర్తి చేయించుకోవాల్సి వస్తోంది. రాసే వారు దొరక్క ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను నివారించేందుకు ఫేస్ పే యంత్రాన్ని ఏర్పాటు చేశారు.
☛ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో ఖాతా ఉన్నవారు ఈ యంత్రం వద్ద నిల్చుంటే అందులోని కెమెరా ఆన్ అవుతుంది. ఖాతా నంబరు నమోదు చేయాల్సిన పని లేదు.
☛ యంత్రం ఖాతాదారు ముఖాన్ని గుర్తించి వారి ఖాతాలో ఎంత సొమ్ము ఉందో చెబుతుంది. ☛ ఎంత కావాలో నమోదు చేయగానే వారి పేరుతో వోచర్ వస్తుంది. దీన్ని సరిచూశాక ఓకే అనే బటన్ నొక్కితే యంత్రం నుంచి ప్రింట్ వస్తుంది. దానిపై సంతకం లేదా వేలిముద్ర వేసి కౌంటర్‌లో ఇస్తే నగదు ఇస్తారు.



ప్రయోగాత్మకంగా.. ఫేస్ పే యంత్రాలను ప్రయోగాత్మకంగా పది శాఖల్లో ఏర్పాటు చేశాం. ఖాతాదారుల ఫొటో డేటా ఆధారంగా ఇవి పని చేసేలా మా సాంకేతిక బృందం రూపొందించింది. భవిష్యత్తులో ఏటీఎం తరహాలో డబ్బులు తీసుకునేలా సాంకేతికత అందుబాటులోకి తేవడానికి ప్రయత్నిస్తున్నాం.
- ప్రమోద్‌కుమార్‌రెడ్డి, ఛైర్మన్, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు



సులభంగా నగదు తీసుకున్నా నెమలికల్లులో ఖాతా ఉంది. పని మీద గుంటూరు వచ్చినప్పుడు డబ్బులు అవసరమయ్యాయి. పాస్‌బుక్ లేకపోయినా గుంటూరులోని శాఖలో ఉన్న ఫేస్ పే యంత్రంలో అవసరమైన నగదు మొత్తం ఎంటర్ చేయగానే వోచర్ వచ్చింది. ఆ వెంటనే కౌంటర్‌లో డబ్బులు తీసుకున్నా.
- వరగాని వెంకట్రావు, నెమలికల్లు

బార్లు, మద్యం దుకాణాలు సమయపాలన పాటించాల్సిందే
● లేదంటే కేసులు పెడతాం ● ఎక్సైజ్ డీసీ శ్రీనివాసులు


మాట్లాడుతున్న డీసీ శ్రీనివాసులు. పక్కన ఏసీ రవికుమార్‌రెడ్డి, ఏఈఎస్ మారయ్యబాబు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: గుంటూరు, పల్నాడు జిల్లాల్లో గతేడాది అక్టోబరు నుంచి మే 22 వరకు 1,900 ఎక్సైజ్ కేసుల్లో 1,201 మందిని అరెస్టు చేసినట్టు ఆ శాఖ గుంటూరు జోన్ డిప్యూటీ కమిషనర్ (డీసీ) డాక్టర్ కె.శ్రీనివాసులు చెప్పారు. శుక్రవారం బ్రాడీపేటలోని కార్యాలయంలో ఆయన మాట్లాడారు. 'మద్యం దుకాణాల్లో సమయపాలన పాటించాల్సిందే. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు వైన్స్, ఉదయం 11 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు బార్లు పని చేయాలి. ఆహారం తీసుకోవడానికి మరో గంట కలిపి 12 గంటలకు మూసేయాల్సిందే. స్టేషన్ సీఐ, ఎస్సైల పర్యవేక్షణలో ప్రతి రోజు ఒక కానిస్టేబుల్ తమ పరిధిలోని మద్యం దుకాణాలు, బార్లు నిర్ణీత సమయంలో మూతపడేలా చూడాలి. ఈఎస్, ఏఈఎస్ స్థాయిలో టాస్క్‌ఫోర్సు బృందాలు, జిల్లా సహాయ కమిషనర్, డిప్యూటీ కమిషనర్లు తనిఖీలు చేస్తారు. సమయపాలన పాటించని దుకాణాల యజమానులపై కేసులు పెడతాం. పర్మిట్ రూమ్‌లకు అనుమతి లేదు. వీటిని అనధికారికంగా నిర్వహిస్తే చర్యలు తప్పవు. గుంటూరు జిల్లాలో 711 కేసులు నమోదు చేసి 475 మందిని అరెస్టు చేశాం. పల్నాడు జిల్లాలో 1,189 కేసుల్లో 726 మందిని అరెస్టు చేశాం. రెండు జిల్లాల్లోనూ 760 బెల్టుషాపులపై కేసులు పెట్టి 760 మందిని అరెస్టు చేశాం. నవోదయం 2.0లో భాగంగా పల్నాడును నాటుసారా రహిత జిల్లాగా ప్రకటిస్తామ'ని చెప్పారు. గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణాపై టోల్ ఫ్రీ నంబరు 14405కు సమాచారం ఇవ్వాలని జిల్లా సహాయ కమిషనర్ రవికుమార్‌రెడ్డి, ఏఈఎస్ మారయ్యబాబు తెలిపారు.

ఆదాయమంటే చేదా?
■ దుకాణాల వేలంపై జీఎంసీ నిర్లక్ష్యం ■ అక్రమాలకు తావిస్తున్న రెవెన్యూ వైఖరి

న్యూస్‌టుడే - నగరపాలక సంస్థ (గుంటూరు)

జీఎంసీ రెవెన్యూ విభాగం పరిధిలోని దుకాణాల వేలం, అద్దెల ద్వారా వచ్చే ఆదాయం ఏటికేడు పెరగాల్సి ఉన్నా.. కొన్నేళ్లుగా కదలిక లేదు. బకాయిల వసూళ్లు కూడా మొక్కుబడి తంతుగా సాగుతోంది. మరోవైపు 25 ఏళ్లు దాటి.. కాలపరిమితి ముగిసిన దుకాణాలకు తిరిగి వేలం నిర్వహించి, అద్దె ప్రాతిపదికన కేటాయించాల్సి ఉన్నా అధికారులు మీనమేషాలు లెక్క పెడుతున్నారు. 25 ఏళ్లు పూర్తయి కోర్టులో కేసులు పరిష్కారమైన కొల్లి శారదా మార్కెట్, ఎన్టీఆర్ స్టేడియం వద్ద దాదాపు 150 దుకాణాలకు ఆక్షన్ నిర్వహించకుండా కొన్ని నెలలుగా పెండింగ్‌లో పెట్టారు. దీనివల్ల జీఎంసీ ఆదాయానికి గండి పడింది. కొన్ని దుకాణాలకు సంబంధించి కోర్టుల్లో ఉన్న కేసుల్లో కౌంటర్లు, రిమార్కులు దాఖలు చేయడంలోనూ నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు.
రిజిస్ట్రేషన్ విలువ ఆధారంగా.. చుట్టుపక్కల ఉన్న అద్దెలతో పోల్చి చూసి, గతంలో ఉన్న అద్దెకు 33% అదనంగా పెంచి.. ఈ రెండింటిలో ఎక్కువగా ఉన్న మొత్తాన్నే అద్దెగా నిర్ణయిస్తారు. ఇలా ప్రతి మూడేళ్లకోసారి పెంచుతూ వెళ్లాలి. కానీ.. రెవెన్యూ సిబ్బంది సొంతలాభంపై మక్కువతో అద్దెల విధింపులో తేడాలు చూపిస్తున్నారు. తద్వారా జేబులు నింపుకొంటున్నారు. దుకాణాలకు సంబంధించిన డిమాండ్ ఆన్‌లైన్‌లో రావడం లేదు. అద్దెను సిబ్బంది డీడీల రూపంలోనే తీసుకుంటున్నారు. ఇలా వసూలు చేస్తున్న మొత్తాల్లో కొంత జీఎంసీ ఖజానాకు జమ కావడం లేదు.

దుకాణ సముదాయాలు: 57
దుకాణాలు: 1,126
25 ఏళ్లుదాటినవి: 225
డిమాండ్: రూ. 7.17 కోట్లు
గత ఆర్థిక సంవత్సరంలో వసూలైంది: సుమారు రూ. 4.90 కోట్లు


జిన్నాటవర్ ఎదుట జీఎంసీ దుకాణ సముదాయం

సబ్ లీజ్‌ల సంగతేంటి?
పలుకుబడితో వేలంలో దుకాణాలు పొందిన పలువురు.. భారీ మొత్తాలకు వాటిని సబ్ లీజులకిస్తున్నారు. అయినా.. జీఎంసీ అధికారులు కిమ్మనడం లేదు. నగరంలో అత్యధికంగా షాపులు ఇలానే ఉన్నాయి. నిబంధనల ప్రకారం ఇలా చేయకూడదు. డివిజన్లవారీగా దుకాణ సముదాయాలపై సర్వే చేసి వచ్చిన వివరాల ఆధారంగా కొత్తగా వేలం నిర్వహిస్తే జీఎంసీకి భారీగా ఆదాయం సమకూరుతుంది.

డిటర్జెంట్ సబ్బుల మాటున సిగరెట్ల అక్రమ రవాణా
రూ. 1.97 కోట్ల సరకు జప్తు


దుకాణంలో అక్రమంగా నిల్వ ఉన్న సిగరెట్లను జప్తు చేసిన విజిలెన్స్ అధికారులు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: దుస్తులు ఉతికే సబ్బు ప్యాకెట్ల మాటున అనుమతుల్లేని సిగరెట్ల అక్రమ రవాణాను శుక్రవారం గుంటూరు విజిలెన్స్ అధికారులు అడ్డుకున్నారు. రూ. 1.97 కోట్ల విలువైన సిగరెట్లను జప్తు చేశారు. విజిలెన్స్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరుకు చెందిన సూర వెంకటేశ్వరరావు డిస్పోజల్ గ్లాసులు, ప్లేట్ల విక్రయం పేరుతో బుడంపాడు రోడ్డు సమీపంలోని జాతీయ రహదారి పక్కన అన్నపూర్ణకాంప్లెక్స్‌లో ఒక దుకాణం అద్దెకు తీసుకున్నారు. అనుమతుల్లేని పలు కంపెనీలకు చెందిన సిగరెట్లను బిహార్ రాష్ట్రం నుంచి లారీల్లో తీసుకొచ్చి ఇక్కడ నిల్వ చేస్తున్నారు. ఎవరూ గుర్తించకుండా డిటర్జెంట్ సబ్బు ప్యాకెట్లను అడ్డుగా పెట్టి సిగరెట్లను లోడ్ చేసేవారు. గుంటూరుకు లోడ్ రాగానే.. గంటల వ్యవధిలో వాటిని ఇతర లారీల్లోకి ఎగుమతి చేసి చుట్టుపక్కల జిల్లాల్లోని దుకాణాలకు పంపించేవారు.
ఉమ్మడి జిల్లాలో ఇలాంటి సిగరెట్లను గుర్తించిన విజిలెన్స్ అధికారులు నిఘా పెట్టారు. నెల రోజులపాటు దర్యాప్తు చేశాక.. శుక్రవారం విజిలెన్స్ డీజీ హరీష్‌కుమార్‌గుప్తా ఆదేశాలతో ఎస్పీ సూర్యశ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో సీఐ చంద్రశేఖర్, జీఎస్టీ ఏసీ వై.చంద్రుడు, డీసీటీవో కిషోర్, సీఎస్‌డీటీ భాస్కర్ సిబ్బందితో దాడులు చేశారు. దుకాణంలో నిల్వ ఉన్న సిగరెట్లతోపాటు ఇతర ప్రాంతాలకు తరలించేందుకు లారీల్లో సిద్ధంగా ఉన్న సరకును కూడా జప్తు చేశారు. సూర వెంకటేశ్వరరావు, ఇతని సహచరుడు నిరంజన్, లారీ డ్రైవర్ ధరందేవ్ సహా బిహార్‌లో సరఫరా చేసిన సుభాష్‌లపై కేసు నమోదు చేశారు.



లక్ష మల్లెల పూజ
హనుమజ్జయంతి వేడుకల్లో భాగంగా గుంటూరులో ప్రసన్నాంజనేయస్వామికి లక్ష మల్లెల పూజ.
- న్యూస్‌టుడే, గుంటూరు సాంస్కృతికం

DRU GOLD డ్రూ గోల్డ్
పాత బంగారు ఆభరణాలను కొనుగోలు చేస్తాము
తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలను విడిపిస్తాము
73308 42444 | 90770 90770
ప్లాట్స్ ప్లాజా, 8వ లైన్, అరండల్‌పేట, గుంటూరు

ఏడాది వరకు తూటాకు, గుర్రపుడెక్క బాధ్యత గుత్తేదారులదే
■ ఎక్కడ పెరిగినా వారే తొలగిస్తారు ■ ఇన్‌ఛార్జి ఎస్ఈ వెంకటరత్నం

దుగ్గిరాల, న్యూస్‌టుడే


దుగ్గిరాల మండలం చింతలపూడి వద్ద తూర్పు కాలువలో తూటాకు తొలగింపు పనులు

కృష్ణా పశ్చిమ డెల్టాలోని కాలువల్లో పనులు మొదలయ్యాయి. కొన్నిచోట్ల నెమ్మదిగా జరుగుతున్నాయి. జూన్ నెలాఖరు లేదా జులైలో కాలువలకు సాగు నీరిచ్చే అవకాశం ఉంది. ఈ వ్యవధిలోనే పనులన్నీ పూర్తి చేయాల్సి ఉంది. పశ్చిమ డెల్టాలోని ఐదు ప్రధాన కాలువల్లో, వాటికి అనుసంధానంగా ఉన్న వందలాది బ్రాంచి కాలువల్లో తూటాకు దట్టంగా పేరుకుపోయింది. తెనాలి డీసీ పరిధిలోని దుగ్గిరాల మండలం చింతలపూడి వద్ద తూర్పు కాలువలో రెండు రోజుల క్రితం తూటాకు తీసే పనులు ప్రారంభించారు. పశ్చిమ డెల్టా ఈఈ, జిల్లా ఇన్‌ఛార్జి ఎస్ఈ వెంకటరత్నం 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ.. ఈసారి తూటాకు, గుర్రపుడెక్క, నాచు తొలగింపు విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. ఈ పనులు చేసిన గుత్తేదారులు వచ్చే ఏడాది మార్చి వరకూ ఆ బాధ్యతలు చూస్తారన్నారు. ఈ మధ్యకాలంలో ఎక్కడ అవి పెరిగినా వారే తొలగించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. పశ్చిమ డెల్టాలో రూ. 25 కోట్లతో 746 పనులు జరుగుతున్నాయన్నారు. నెల రోజుల వ్యవధిలో పనులు పూర్తి చేయాలని గుత్తేదారులకు చెబుతున్నామన్నారు. శివారు ప్రాంత భూములకూ నీరివ్వాలని ప్రభుత్వం నిర్దేశించిందని తెలిపారు.

పీజీ, ఐసెట్ నోటిఫికేషన్ విడుదల

ఏ.ఎన్.యు, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సెల్ఫ్ ఫైనాన్స్ కింద ఎంఏ, ఎంకామ్, ఎమ్మెస్సీ, ఎంఎల్ఐఎస్సీ, ఎంఈడీ, ఎంపీఈడీ, ఐసెట్ కోర్సుల్లో చేరేందుకు శుక్రవారం నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. ఓసీ విద్యార్థులకు రూ.850, బీసీ రూ.750, ఎస్సీ, ఎస్టీ, విభిన్న ప్రతిభావంతులు రూ.650 ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి. ఈ నెల 26 నుంచి వచ్చేనెల 10లోపు ఫీజు చెల్లించుకోవచ్చని ప్రవేశాల విభాగం సంచాలకులు వెల్లడించారు. అపరాధ రుసుంతో జూన్ 15 వరకు ఫీజు చెల్లించుకోవచ్చని తెలిపారు. జూన్ 19న పీజీ కోర్సుల ప్రవేశ పరీక్ష, ఐసెట్ నిర్వహిస్తున్నట్లు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.

LIC HFL
LIC HOUSING FINANCE LTD
with you, for your dream home

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
డి.నెం.6-21-21, గ్రౌండ్ ఫ్లోర్, 9/2, అరండల్‌పేట, గోగుల హౌస్, గుంటూరు-522002, ఎ.పి., ఫోన్: 0863-2254743

ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (LIC HFL) వారి యొక్క అధీకృత అధికారిగా ఉన్న ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 నందు చెప్పబడిన నిబంధనలు మరియు అందలి సెక్షన్ ...

ఇ-వేలం యొక్క వెబ్‌సైట్	https://bankauctions.in
ఆస్తి తనిఖీ కొరకు తేదీ & సమయం	07.06.2025 ఉ॥ 10.00 గం॥ నుండి సా॥ 05.00 గం॥ మధ్యన
టెండరు / సీల్డ్ బిడ్ సమర్పించుటకు చివరి తేదీ	24.06.2025 సా॥ 05.00 గం॥ లోపు
ఇ-వేలం తేది మరియు సమయం	25.06.2025 ఉ॥ 11.00 గం॥ నుండి మ॥ 01.00 గం॥ వరకు

తేదీ: 23-05-2025, ప్రదేశము: గుంటూరు
సం/- అధీకృత అధికారి, ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

నల్ల బర్లీ.. రైతు వర్రీ
● పొగాకు కొనేవారు లేక విలవిల ● వర్షాలకు తడిసిపోతున్న బేళ్లు


ఈనాడు - అమరావతి

ఉమ్మడి జిల్లాలో నల్లబర్లీ పొగాకు కొనుగోలు చేసేవారు లేక సాగుదారులు నష్టపోతున్నారు. గత రెండేళ్లుగా ధరలు ఆశాజనకంగా ఉండటంతో ఈ ఏడాది అధిక పెట్టుబడులు పెట్టి పొగాకు పండిస్తే మార్కెట్‌లో అడిగేవారు లేరు. ఈసారి సుమారు లక్ష ఎకరాల్లో నల్ల బర్లీ సాగు చేశారు. ఎకరా సాగుకు రూ. 1.25 లక్షల వరకు వెచ్చించారు. ఎకరాకు 10 నుంచి 12 క్వింటాళ్ల వరకు దిగుబడులు వచ్చాయి. క్వింటా రూ.7 వేలకు కూడా కొనేవారు లేక డీలాపడుతున్నారు. ఐడీ నంబర్లు ఇచ్చి సాగు చేయించినా పొగాకు కంపెనీలు డిమాండ్ లేదని ముఖం చాటేశాయి. రైతులు కంపెనీ ప్రతినిధులను నిలదీస్తే పది చెక్కులు పొగాకు తీసుకెళ్తే రెండు లేదా మూడు చెక్కులు కొనుగోలు చేసి మిగిలింది నాణ్యత సాకు పేరుతో వెనక్కి పంపుతున్నారు. కొనుగోలు చేస్తున్న పొగాకుకు రూ.8వేలకు మించి ఇవ్వడం లేదు.
☛ డిసెంబరు నుంచి ఆకు కొట్టడం మొదలుపెట్టి మార్చి ఆఖరుకు పూర్తి చేస్తారు. ఫిబ్రవరి నుంచి కొనుగోళ్లు మొదలై ఏప్రిల్ నాటికి సింహభాగం పూర్తవుతాయి. అరకొరగా ఆఖరులో వచ్చే పొగాకు మాత్రమే మే నెలలో మార్కెట్‌కు తెస్తుంటారు. ఈ ఏడాది మే ఆఖరు వస్తున్నా కొనుగోళ్లు ఊపందుకోలేదు. దీంతో పొలాల్లో నేలపై కట్టెలు పెట్టి వాటిపై పొగాకు బేళ్లు పెట్టి నిల్వ చేశారు. ఇటీవల కురిసిన వర్షాలు, ఈదురుగాలులకు కొన్నిచోట్ల తడిసి పనికి రాకుండా పోయింది. నిల్వ పొగాకు నాణ్యత తగ్గుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈసారి సన్న, చిన్నకారు రైతులు కౌలుకు తీసుకుని సాగు చేశారు. ఖర్చు కూడా పెరిగింది. పొగాకు ఆకు కొట్టడం నుంచి తాళ్లకు గుచ్చడం వరకు కూలీలకు ఒప్పందాలు ఇచ్చి పనులు పూర్తి చేయించారు. పొగాకు అమ్మితే కానీ కూలీలకు సొమ్ము ఇవ్వలేని పరిస్థితి.


పసుమర్రులో పొలాల్లోనే నల్లబర్లీ పొగాకు బేళ్లు




కంపెనీలు కొనడం లేదు
మెట్ట భూముల్లో ఇతర పంటలు ఆశాజనకంగా లేకపోవడం, పొగాకు కంపెనీలు తాము కొనుగోలు చేస్తామని భరోసా ఇవ్వడంతో గతం కంటే ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేశాం. 20 ఎకరాల్లో పండిస్తే ఇప్పుడు కొనడం లేదు. కౌలు, కూలీల ధర, పెట్టుబడి పెరిగిన నేపథ్యంలో క్వింటా రూ.7వేలకు కొంటే ఎకరాకు రూ.లక్షకుపైగా నష్టం వస్తుంది.
-జక్కంపూడి అశోక్, రైతు, పసుమర్రు



ఏం చేయాలో తోచడం లేదు
మంచి ధరలు వస్తాయని కంపెనీలు చెబితే ఈ సారి పొగాకు పండించాం. ఇప్పుడు ఎవరూ కొనడం లేదు. పొలాల్లో నిల్వ చేస్తే వర్షానికి తడిసిపోతుంది. రైతులను కంపెనీలు మోసం చేస్తున్నాయి. ప్రభుత్వమే కంపెనీలతో పొగాకు కొనుగోలు చేయించి ఆదుకోవాలి.
-మందపల్లి సాంబయ్య, రైతు, పసుమర్రు

(c) eenadu



2019లో వెలిగిపోతూ..



ప్రస్తుత పరిస్థితి..

అక్షరాలా వెలగాలి.. ఆదర్శమై నిలవాలి..

తాడేపల్లి వద్ద జాతీయ రహదారి డివైడర్ మధ్యలో ఏర్పాటు చేసిన 'ఐ లవ్ అమరావతి' ఫౌంటెన్ కళావిహీనంగా మారింది. రాజధానికి వచ్చే అతిథులకు స్వాగతం పలికేందుకు దీన్ని 2019లో అప్పటి తెదేపా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రంగు రంగుల విద్యుద్దీపాల మధ్య నీళ్లు నాట్యమాడుతూ చూపరులను ఈ ఫౌంటెన్ ఆకట్టుకునేది. వైకాపా పాలనలో దీని నిర్వహణను పట్టించుకోకపోవడంతో అక్షరాలు పగిలిపోయి, రాళ్లు ఊడిపోయి పరిసరాలన్నీ అపరిశుభ్రంగా మారాయి. ప్రభుత్వం స్పందించి ఆనాటి కళ మళ్లీ తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. -ఈనాడు, అమరావతి

పచ్చని ముప్పు



మంగళగిరి టిడ్కో గృహాలకు వెళ్లేదారిలోని ఖాళీ స్థలంలో వాన నీరు, మురుగు చేరుతోంది. దీనిపై పచ్చగా పాచి పేరుకుపోయింది. నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. మంగళగిరిలో నీరు నిల్వ ఉండకుండా కార్పొరేషన్ అధికారులు చాలాచోట్ల గుంతలను పూడ్చుతున్నారు. దీన్ని కూడా పూడ్చివేసి వ్యాధులు ప్రబలకుండా చేయాలని ప్రజలు కోరుతున్నారు. -ఈనాడు, అమరావతి

వైభవంగా వీరాంజనేయస్వామి రథోత్సవం



పొన్నూరు, న్యూస్‌టుడే: హనుమజ్జయంతి వేడుకల సందర్భంగా పొన్నూరు పట్టణం సహస్రలింగేశ్వర స్వామి ఆలయంలో వెలిసిన శ్రీసువర్చలా సమేత వీరాంజనేయస్వామి ఉత్సవమూర్తులను శుక్రవారం రాత్రి ప్రత్యేక రథంపై మంగళవాయిద్యాల మధ్య పట్టణ పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. మహిళలు నిర్వహించిన కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది.

పీజీ మొదటి, మూడో సెమిస్టర్ ఫలితాలు విడుదల

ఏ.ఎన్.యు, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని పీజీ కళాశాలలో ఈ ఏడాది జనవరిలో నిర్వహించిన పీజీ మొదటి, మూడో సెమిస్టర్ ఫలితాలను సీఈ ఆలపాటి శివప్రసాద్ విడుదల చేశారు. ఎంబీఏ హోటల్ మేనేజ్‌మెంట్ మొదటి సెమిస్టర్‌లో 31 మంది పరీక్ష రాయగా 21 మంది, బీవోటీలో 72 మంది పరీక్ష రాయగా 36 మంది ఉత్తీర్ణత సాధించారు. మూడో సెమిస్టర్ ఎంఈడీలో 244 మంది పరీక్ష రాయగా 175 మంది, హోటల్ మేనేజ్‌మెంట్‌లో 22 మంది పరీక్ష రాయగా 19 మంది, తెలుగులో 23 మంది పరీక్ష రాయగా 22 మంది, సీడీఎస్‌లో 43 మంది పరీక్ష రాయగా 42 మంది ఉత్తీర్ణత సాధించారు. పరీక్ష పత్రాల పునర్ మూల్యాంకన కోసం జూన్ 2లోపు ఒక్కో పేపర్‌కు రూ.1860 చెల్లించాలని సీఈ తెలిపారు. మరిన్ని వివరాలను విశ్వవిద్యాలయం వెబ్‌సైట్‌లో ఉంచామన్నారు.

పున్నమ్మ చెరువు ఆక్రమణలపై విచారణ

తాడికొండ, న్యూస్‌టుడే: తాడికొండలో ఎనిమిది ఎకరాల్లో విస్తరించి ఉన్న పున్నమ్మ చెరువులో అక్రమ నిర్మాణాలు తొలగించి పునరుద్ధరించాలని గ్రామస్థులు, స్థానిక తెదేపా, సీపీఐ నాయకులు కోరారు. నకిలీ వారసులను సృష్టించి చెరువు భూమిని కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. ఏప్రిల్ 14న బంగారు కుటుంబాలు కార్యక్రమంలో భాగంగా పొన్నెకల్లుకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆక్రమణలపై విచారణ జరపాలని వినతిపత్రం అందించారు. ఉన్నతాధికారులు పూర్తి విచారణ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ నేపథ్యంలో తాడికొండ పంచాయతీ కార్యాలయంలో డీఎల్‌పీవో శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం విచారణ నిర్వహించారు. గ్రామస్థులు, పలు రాజకీయ పార్టీల నేతలతో సమావేశమయ్యారు. గత 8 ఏళ్లుగా ఈ చెరువులో ఆక్రమణలపై వివాదాలు జరుగుతూనే ఉన్నాయి. తెదేపా జిల్లా అధికార ప్రతినిధి గుంటుపల్లి మధుసూదనరావు మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో ప్రభుత్వ అధికారులు ప్రైవేటు వ్యక్తులతో కుమ్మక్కై చెరువును కాజేశారని తెలిపారు. వందల కోట్ల విలువైన భూమిని గుంటూరుకు చెందిన కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ పేరిట నకిలీ రిజిస్ట్రేషన్లు చేసుకున్నారని తెలిపారు. సీఆర్‌డీఏ అనుమతుల్లేకుండా కట్టిన నిర్మాణాలు వెంటనే కూల్చి వేయాలని అధికారులను డిమాండ్ చేశారు. ఆ సమయంలో తహసీల్దారుగా పని చేసి ఆక్రమణదారులకు సహకరించిన కుటుంబరావుపై విచారణ చేయాలని కోరారు. సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ గత 6 ఏళ్లుగా సీపీఐ పున్నమ్మ చెరువు ఆక్రమణలపై అలుపెరగని పోరాటం చేస్తున్నామని తెలిపారు. పున్నమ్మ చెరువు కాపలాదారులు సుజాత, శ్రీలక్ష్మిలు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా చెరువుకు కాపలా కాస్తున్నామని, ఆక్రమణదారులు తమను బెదిరించి ఇల్లు ఖాళీ చేసి వెళ్లిపోవాలని బెదిరించారని చెప్పారు. కార్యక్రమంలో తెదేపా మండలాధ్యక్షుడు తలశిల ప్రసన్న కుమార్, సీనియర్ నాయకులు ఎడ్డూరి హనుమంతురావు, తెదేపా నాయకులు గడ్డిపాటి సాంబశివరావు, తెలుగుయువత నాయకులు చిగురుపాటి అనూప్ తదితరులు పాల్గొన్నారు. డీఎల్‌పీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ పున్నమ్మ చెరువు ఆక్రమణలపై వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించామని, పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని చెప్పారు.

నాలుగు మండలాల్లో స్వల్ప వర్షపాతం

కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో గురువారం ఉదయం నుంచి శుక్రవారం ఉదయం వరకు నాలుగు మండలాల్లో స్వల్ప వర్షపాతం నమోదైంది. వట్టిచెరుకూరు 6.2, దుగ్గిరాల 2.8, చేబ్రోలు 2, తుళ్లూరు 1.6 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది.

సమానత్వం పాటించాల్సిందే..

నగరంపాలెం, న్యూస్‌టుడే: గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధ చట్టాన్ని సమర్థంగా అమలు చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కె.విజయలక్ష్మి సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.విజయలక్ష్మి మాట్లాడుతూ చట్టాన్ని సమర్థంగా అమలు చేస్తే.. బాలికల నిష్పత్తి పెంచవచ్చన్నారు. సమాజంలో పురుషులతో సమాన సంఖ్యలో మహిళలు ఉండాలన్నారు. బాలికలకు అవకాశాలు కల్పిస్తే ఉన్నత స్థాయికి ఎదుగుతారన్నారు. వివక్ష వీడి మగపిల్లలతో సమానంగా ఆడపిల్లలను చూసుకోవాలన్నారు. ఆహారం, చదువు, స్వేచ్ఛ, అవకాశాలు కల్పించే విషయంలో సమానత్వం పాటించాలన్నారు. స్కానింగ్ చేసే అధికారం రేడియాలజిస్టులు, గైనకాలజిస్టులకు మాత్రమే ఉంటుందన్నారు. ఆర్ఎంపీలు స్కానింగ్‌కు రిఫర్ చేసే అధికారం లేదని, అలా చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకొంటామన్నారు.

91.9 FM Vijayawada

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజ్ స్టైల్	సా. 5 - రా. 9
ఈ స్టార్ మీ స్టార్	రా. 9 - రా. 10
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 10 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297

తండ్రికి నీళ్లు తెస్తూ.. బాలుడి దుర్మరణం

తుళ్లూరు, న్యూస్‌టుడే: తండ్రికి మంచి నీరు తీసుకురావటానికి వెళ్లిన బాలుడు లారీకి కింద పడి మృతి చెందిన దుర్ఘటన శుక్రవారం సాయంత్రం రాయపూడి సమీపంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తుళ్లూరు ఎస్సీ కాలనీకి చెందిన అంకం అభిరామ్, మరియ్మలది రెక్కాడితే గాని డొక్కాడని పేద కుటుంబం. వ్యవసాయ పనులతో పాటు గేదెలు మేపుకొంటూ జీవిస్తున్నారు. వీరి కుమారుడు అభిషేక్ (13) తుళ్లూరులోని స్థానిక పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నాడు. వేసవి సెలవుల్లో ఖాళీగా ఉండటంతో శుక్రవారం తండ్రి నాని, తాతతో కలిసి తుళ్లూరు, రాయపూడి గ్రామాల మధ్య గేదెలు మేపడానికి వెళ్లాడు. మధ్యాహ్నం ఎండ వేడి ఎక్కువగా ఉండడంతో రాయపూడి సమీపంలోని పెట్రోల్ బంకులో కూలింగ్ వాటర్ తీసుకురావడానికి తండ్రి బైక్ తీసుకొని వెళ్లాడు. తిరిగి వస్తుండగా.. తుళ్లూరు వైపు నుంచి డస్ట్ నింపుకొని వస్తున్న లారీ ఎదురుగా వచ్చి ఢీ కొట్టి.. కొద్ది దూరం లాక్కువెళ్లింది. తీవ్ర గాయాలు కావడంతో బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు. కొద్ది రోజుల్లో పాఠశాలకు వెళ్లి ఆడుతూ పాడుతూ చదువుకోవాల్సిన కుమారుడిని విగతజీవిగా చూసి తల్లిదండ్రులు గుండెలవిసేలా రోధించారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని తుళ్లూరు ఎస్సీ కాలనీ వాసులు బాలుడి మృత దేహాన్ని రోడ్డుపైనే ఉంచి ధర్నాకు దిగారు. తుళ్లూరు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు నమోదు చేసుకున్నారు.

స్నేహితుణ్ని తీసుకొచ్చేందుకు వెళ్తూ మృత్యుఒడికి..



షేక్ సుభాని (పాత చిత్రం)

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: రోడ్డు వెంబడి ఎటువంటి సిగ్నల్స్ లేకుండా నిలిపి ఉన్న లారీని వెనుక నుంచి ఢీ కొట్టిన యువకుడు దుర్మరణం చెందిన ఘటన తెనాలి మండలం అంగలకుదురులో జరిగింది. తెనాలి గ్రామీణ ఎస్సై ఆనంద్ కథనం ప్రకారం... అంగలకుదురుకు చెందిన షేక్ సుభాని (24) గురువారం అర్ధరాత్రి 1 గంట తర్వాత తన స్నేహితుడి తీసుకురావడానికి తెనాలి రైల్వేస్టేషన్‌కు ద్విచక్ర వాహనంపై బయల్దేరి మార్గమధ్యలో రోడ్డు వెంబడి నిలిపి ఉన్న లారీని ఢీ కొట్టారు. తలకు తీవ్ర గాయం కావడంతో ఘటనా స్థలిలోనే మృతి చెందారు. అతను గ్రామంలోని ఒక దుకాణంలో పని చేస్తారు. కొద్ది రోజుల క్రితమే సుభాని అన్న వివాహం జరిగింది. అంతలోనే ఈ విషాద వార్తతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. కాగా గుంటూరు నుంచి కొల్లూరుకు ఖాళీ లారీతో వెళుతున్న డ్రైవర్ ప్రమాదం జరిగిన తర్వాత కూడా లోపల 'మత్తు'లోనే నిద్రపోతున్నాడు. ప్రమాదాన్ని గుర్తించిన గ్రామస్థులు అతనిని లేపి ప్రమాదం జరిగిందని చెబితే, చూసి అక్కడి నుంచి పరారయ్యాడు. పోలీసులు కేసు నమోదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో హెడ్‌కానిస్టేబుల్ మృతి



కీర్తి వెంకటరాజు (పాత చిత్రం)

పెదనందిపాడు, న్యూస్‌టుడే: పెదనందిపాడు-పర్చూరు రహదారిలో శుక్రవారం ఉదయం (ఉదయం 2 గంటలకు) జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా.. మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన ఇది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల మేరకు. . బాపట్ల పోలీస్ ఇంటిలిజెన్స్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న కీర్తి వెంకటరాజు గుంటూరు నుంచి పెదనందిపాడు మీదుగా కారులో చీరాల వెళుతుండగా పెదనందిపాడు వద్ద చప్టా సమీపంలో వాహనం అదుపుతప్పి పక్కన ఉన్న చింత చెట్టుకు ఢీకొంది. ఈ ఘటనలో వెంకటరాజు (51) అక్కడికక్కడే మృతి చెందారు. ఆయనకు భార్య ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. కారు ముందు భాగం నుజ్జునుజ్జు అయ్యింది. కారు నడుపుతున్న గుప్తాకు ఎడమ కాలు విరిగింది. ఏఎస్సై బాల శౌరి ఘటనా స్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఆసుపత్రికి.. క్షతగాత్రుడిని 108 వాహనంలో గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

బ్రాయిలర్ ధరలు (కిలో /కి రూ.లలో)



వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 122, రిటైల్ ధర - 144, చికెన్ విత్‌స్కిన్ - 209, చికెన్ స్కిన్‌లెస్ - 238.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -119 రిటైల్ ధర 141 చికెన్ విత్ స్కిన్ - 204, చికెన్ స్కిన్‌లెస్ - 233.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 125, 134, 145 చికెన్ విత్ స్కిన్ - 236 చికెన్ స్కిన్‌లెస్ - 246.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 530 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.87/-.



ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ (పూర్వం-సిజిజిబి)

(ప్రభుత్వ రంగ సంస్థ ప్రాయోజిత బ్యాంక్ : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా)

కృష్ణనగర్, గుంటూరు బ్రాంచి (7031), గుంటూరు. ఫోన్: 9390478331

Email:bm0031@apgb.bank Date: 23-05-2025

ఋణగ్రహీతకు అమ్మకము గురించిన నోటీసు (30 దినముల నోటీసు)

[illegible]

స్థిరాస్తుల వివరములు

[illegible]

తేది: 23-05-2025, స్థలం: గుంటూరు

Union Bank of India — సెబాస్టియన్ రోడ్ శాఖ

9/1/199/218/2 & 13, సెయింట్ మెరీస్ రోడ్, పాన్‌షాప్ ఆఫ్ ఎదురుగా, సికింద్రాబాద్-500003

ఇ-వేలం అమ్మకం ప్రకటన

[illegible]

విక్రయించబడే హామీగల స్థిరాస్తుల వివరం:

[illegible]

రిజర్వు ధర (మెషినరీ) ... బిడ్ పెంచవలసిన మొత్తం: రూ.10,00,000/-

ఇ-వేలం తేది మరియు సమయం: 13.06.2025 ... సా.05.00 గం. వరకు. ... https://baanknet.com

[illegible]

ఈ-వేలం ... మరియు ఆస్తి ఐడితో ... కు తగినంత ముందుగా ... చెల్లించిందిగా విజ్ఞప్తి.

[illegible]

తేది: 22.05.2025, ప్రదేశం: హైదరాబాద్ అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 94757 50267.

BUSINESS OFFER

Agrochemical Biostimulants available in Bulk at reasonable rates with O forms. Excellent Business Opportunity for Scheme Operators. Ph: 9731141704

REAL ESTATE

GENERAL

ప్రతినెలా రెంటల్ ఇన్‌కమ్ వచ్చే విధంగా తిరుపతిలో సర్వీసు అపార్ట్‌మెంట్స్ డిజైన్ చేయబడినవి. సంప్ర॥ 99088 22077.

FLAT FOR SALE

GUJJANAGUNDLA

3BHK Flats for Sale: 1520 Sft Fully Finished New Flats are available for sale at Rathnagiri Colony, Palakaluru Road, Guntur. Ph: 79893 83871.

TENALI

తెనాలి పాండురంగపేట, ఘంటావారి వీధిలో కళ్యాం రెసిడెన్సీ నందు 3BHK డీలక్స్ ఫ్లాట్లు అమ్మకమునకు కలవు. సంప్ర॥ 8886209575, 9440924300.

GENERAL

2BHK Flat For Sale at Bhramari Enclave I, 1/12, Brodipet Guntur-East Facing- Covered Car Parking & Lift-Well maintained. Mob: 9967588025

సీనియర్ సిటిజెన్స్ కొరకు నిర్మించిన "జీవనరాగం" వడ్లమూడి రోడ్డు, విజ్ఞాన్ యూనివర్సిటీ మరియు DVC హాస్పటల్ దగ్గరలో ఉన్న యూనిట్ నెం. 39 అమ్మబడును. 98664 86780.

LAND FOR SALE

GENERAL

8 ఎకరములు డెవలప్‌మెంట్‌కి: విజయవాడ గన్నవరం వెస్ట్ బైపాస్ అవుటర్ రింగుని మరియు పిన్నమనేని సిద్దార్థ మెడికల్ కాలేజిని ఆనుకుని 8 ఎకరములు డెవలప్‌మెంట్‌కి కలదు. ✆ 88774 58888.

తెనాలి, నారాకోడూరు మధ్య విజ్ఞాన్ యూనివర్సిటీ సమీపంలో (వెనక) ఉత్తర పడమర రోడ్లు, బోర్, మామిడి, కాయకూరల వ్యవసాయ సాగు భూమి 6 ఎకరముల అమ్మకమునకు కలదు. ✆: 70934 99168.

గుంటూరు జిల్లా, పొన్నూరు (మం), కొండమూడి గ్రామం, తారు రోడ్ ఫేస్, సర్వే నెం. 303 లోని 4.37 ఎకరముల మాగాణి పొలం అమ్మకానికి కలదు. @: 83330 73931.

LEASE/ SALE

LAKSHMI PURAM

గుంటూరు, పండరీపురం, 1st లైన్, Opp. రామాలయం, 60 అ|| రోడ్, 270 చ||గ||, వెస్ట్ ఫేసింగ్ స్థలం అమ్మకానికి లేదా లీజుకు కలదు. @: 83673 36999.

TO LET

COMMERCIAL

గుంటూరు, GT రోడ్, పల్నాడు బస్టాండ్ దగ్గర కాంప్లెక్స్, గ్రౌండ్ ఫ్లోర్ 3500 Sft, 1st ఫ్లోర్ 5500 Sft, సెల్లార్ పార్కింగ్ కలదు, బ్యాంక్స్ హాస్పిటల్స్, స్కూల్స్ అద్దెకు కలదు. 98664 48488.

JOBS

Wanted Female Accountants (B-Com/ M.Com) Having work experience in audit offices, Proficient in Tally Prime, GST and Income Tax filing to work in Guntur City. 63009 75241.

గుంటూరులో మొబైల్స్ షోరూమ్ (మొబైల్స్ యాక్సిసరీస్ షాపులు)లలో పనిచేయుటకు స్టాఫ్ కావలెను. (10 మంది) జీతం : 12000/- ప్రతి 6 నెలలకు ఇక్రిమెంటు (1200/-) కలదు. ఏ ఫీల్డ్‌లో అయిన సేల్స్ రంగంలో అనుభవం కలవారికి ఆకర్షణీయమైన జీతం. ప్రాధాన్యత కలదు. ఫ్రెషర్స్‌కు అవకాశం కలదు. ✆ 89194 94877.

గుంటూరు నగరంలోని ప్రముఖ కనుమూరి హాస్పిటల్‌లో పనిచేయుటకు ICU, NICU, WARDS, OFFICE విభాగాలలో తక్షణ ఉద్యోగావకాశాలు ఉన్నాయి. Paediatricians (MD/DNB/DCH/F.NICU) MBBS, Pharma D పూర్తి చేసిన అభ్యర్థులు. B.Sc., GNM, ANM నర్సింగ్ స్టాఫ్ (Female), ఆఫీస్ స్టాఫ్ - కంప్యూటర్ వాడటం రావాలి, వార్డ్ బాయ్స్ (Ward Boys). ఆసక్తి ఉన్న అభ్యర్థులు వెంటనే సంప్రదించగలరు. 95055 52361. (Doctors & Nurses), 96188 77557 (Others).

నిరుద్యోగులకు మంచిపని, మంచి జీతం. రామకృష్ణ ఓల్డేజ్ హోం (AP No.1) VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు ఇంటి/ వంట పని, బేబి కేర్ కొరకు స్త్రీ/పు వర్కర్లు కావలెను. భో+వ+జీతం : 16-18 వేలు, ఏజెంట్ కమీషన్: 5,000/- ✆ 95422 67788, 95420 47788.

ప్రముఖ E-Kart's నందు అర్జెంటుగా వర్క్ చేయుటకు స్త్రీ/ పురుషులు కావలెను. అర్హత 10-డిగ్రీ. జీతం: 15,000 నుంచి On-line కలదు. 76763 13403.

ద్వారకా సీఫుడ్స్, కొండపి నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ ASOలు, సూపర్‌వైజర్స్ కావలెను. 12 గం||లు డ్యూటీ, ఉచిత భోజనం, వసతి కలదు. ✆ 91542 88707.

VIJNANA VIHARA ENGLISH MEDIUM SCHOOL
Keshava Nagar, Nutakki, Mangalagiri Mdl, Guntur Dist, AP-522303
(Affiliated to CBSE, New Delhi, Affiliation No 130693)
Qualified Staff Required
MOTHER TEACHERS, HIGH SCHOOL : Telugu, Hindi, English, Maths, Social,
OTHER SUBJECTS : PET, Art, Dance, Computer, Hostel Warden
Walk in Interviews on 26-5-2025. 9.30 AM
Send us your resume 83676 85698
resumes.vijnanaviharanutakki@gmail.com
Salary is not a Constraint for the right Candidate

టాటా పవర్ GM సోలార్ సిస్టమ్స్ గుంటూరు ఆఫీస్ సేల్స్ విభాగంలో డోర్ టు డోర్ మార్కెటింగ్ చేయుటకు ఫుల్ టైం ఎంప్లాయిస్ ఆడ/ మగ కావలెను. మంచి జీతం, TA, ఇన్సెంటివ్, PF, ESI సదుపాయం కలదు. కమీషన్ పద్ధతిలో పనిచేయుటకు ఏజెంట్స్, Investment చేయగలిగిన వారి కోసం బిజినెస్ అసోసియేట్స్ అవకాశం కలదు. సంప్ర॥ 93922 27337.

లేడి టెలికాలర్స్ కావలెను. జీతం 10 - 20 వేలు + Incentives సంప్ర॥ స్టార్ అసోసియేట్స్ సత్తెనపల్లి, Ph: 77803 20276, ఇంటర్వ్యూ తేది: 29/05/25.

త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను/ పేషంట్స్ చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K ✆ 91609 00024, 96404 00073.

ప్రముఖ బ్యాంకు అనుబంధ సంస్థలో పని చేయుటకు Rtd, VRS, NRT, హౌస్‌వైఫ్స్, బిజినెస్ పర్సన్స్ కావలెను. ఇన్సెంటీవ్స్, మెడికల్ బెన్ఫిట్స్ & శాలరీ కలదు. వివరాలకు Ph: 85008 02445.

గుంటూరులోని ప్రముఖ కార్పొరేట్ కాలేజీలో పనిచేయుటకు "Junior Lecturers" కావలెను. జీతం: 18,000/- to 25,000/- . ఇంటర్వ్యూ తేది: 25-05-25, టైమింగ్స్ 10 AM - 5 PM. Ph: 93980 48889.

FACULTY/ TEACHERS

Wanted Immediately Experienced English Teachers and Mother Teachers for High School and Pre Primary School. Contact: 94401 10853.

Book your 5 lines Classified Colour Rs.770/- | 3Ads Package Rs.1945/-

5 lines Classified B/W Rs.650/- | 3Ads Package Rs.1625/-

ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడులో ప్రకటన ఇవ్వటం పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

బాధితులకు సీఎం సహాయ నిధి అండ


లబ్ధిదారుడికి చెక్కు అందజేస్తున్న నాయకులు

మంగళగిరి: ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.9.55 లక్షల విలువ గల చెక్కులను మంగళగిరి మండలం ఆత్మకూరులో తెదేపా ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి సంయుక్తంగా శుక్రవారం బాధితుల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేశారు. పులివర్తి అభిరామ్‌కు రూ.6,04,282 సీఎం సహాయ నిధి నగదు చెక్కును అందించారు. మస్తాన్ బాలాజీకి రూ.3,01,700, వెలవల వరలక్ష్మికి రూ.44,324 చెక్కులను అందించారు. సీఎం సహాయనిధి నుంచి వైద్య ఖర్చులకు నగదు విడుదల చేయించిన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్‌కు బాధిత కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపాయి. గ్రామ తెదేపా అధ్యక్షుడు తాటి వెంకట్రావు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు కొమ్మా సుకుమార్ పాల్గొన్నారు.

మంగళగిరి - హైదరాబాద్‌కు ఆర్టీసీ సర్వీసులు

మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి నుంచి హైదరాబాదు వెళ్లేందుకు గుంటూరు, తెనాలి డిపోల నుంచి రెండు ఏసీ సర్వీసులు ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. రాత్రి 10.45 గంటలకు ఒకటి (అమరావతి), రాత్రి 11.45 గంటలకు మరొకటి(ఇంద్ర) బస్సులు మంగళగిరి నుంచి బయలుదేరతాయి. గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఇక్కడి నుంచి హైదరాబాద్ వెళ్లేందుకు బస్సులు లేక ప్రజలు ఇబ్బందులు పడేవారు. స్థానిక బైపాస్ దాకా వెళ్లి బస్సులు ఎక్కాల్సి వచ్చేది. తాజాగా ప్రభుత్వం సర్వీసులను పునరుద్ధరించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మంగళగిరి: 80085 73111 ప్రత్తిపాడు: 99596 89564 తాడికొండ: 97053 99233

స్పందనకు వందనం

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: ❖ ప్రత్తిపాడులో జడ్పీ ఉన్నత పాఠశాల వెనక రోడ్డు వెంట వ్యర్థాలు పేరుకున్నాయి. స్థానికులు ‘మేమున్నాం...మీకు తోడుగా’ ద్వారా పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ నెల 22న ప్రచురితమైన కథనానికి స్పందించిన పంచాయతీ ఇన్‌ఛార్జ్ కార్యదర్శి షేక్.ఖాజా వ్యర్థాలను తొలగింపజేశారు.

❖ నడింపాలెంలో గంగమ్మతల్లి గుడి పక్కన వీధిలో కాల్వలు పారుదల లేక వర్షపు నీరు నిలిచిందని స్థానికులు మేమున్నాం...మీకు తోడుగా ద్వారా సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. 22న ప్రచురితమైన కథనానికి స్పందించి పంచాయతీ కార్యదర్శి ఆర్ జీవన్ మూర్తి స్పందించి కాల్వల పూడిక తీయించారు.

❖ యనమదల రాజీవ్‌నగర్ కాలనీలో కాల్వల్లో నీరు పారడం లేదు. భరించలేని దుర్వాసన వస్తోంది. రాత్రివేళల్లో దోమలతో చాలా ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు మేమున్నాం... మీకు తోడుగా ద్వారా సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ నెల 22న ప్రచురితమైన కథనానికి పంచాయతీ కార్యదర్శి పి. శ్రీనివాసరావు స్పందించి కాల్వల పూడిక తీయించారు.

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: ? ప్రత్తిపాడులో తహసీల్దారు కార్యాలయం ఎదురు రహదారి వెంట పైపులైను మరమ్మతుల కోసం గుంత తీసి పూడ్చలేదు. దుర్వాసన వస్తోంది. - స్థానికులు

✔ కార్మికులతో మరమ్మతులు చేయించి పూడ్చేయిస్తాం. - షేక్.ఖాజా, పంచాయతీ ఇన్‌ఛార్జ్ కార్యదర్శి

? గనికపూడి బీసీ కాలనీలో కాల్వల పూడిక తీయక మురుగు పారుదల లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. దోమల వ్యాప్తి ఎక్కువగా ఉంది. రోగాల ముప్పు ఉంది. - స్థానికులు

✔ కాల్వల్లో ఎప్పటికప్పుడు పూడిక తీయించేలా చర్యలు తీసుకుంటాం. - కల్యాణి, పంచాయతీ కార్యదర్శి

? కోయవారిపాలెంలో జడ్పీ ఉన్నత పాఠశాల వీధిలో చెత్త, వ్యర్థాలు కుప్పలుగా ఉన్నాయి. దోమలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. రాత్రి వేళల్లో నిద్ర ఉండటం లేదు. - స్థానికులు

✔ వ్యర్థాలను తొలగింపజేస్తాం. పారిశుద్ధ్య చర్యలు మెరుగుపరుస్తాం. - విశాలాక్షి, పంచాయతీ కార్యదర్శి

తాడికొండ, న్యూస్‌టుడే: ? తాడికొండ గ్రామంలోని ఎస్సీ కాలనీ మురుగు కాలువలో పూడిక పేరుకుపోయింది. మురుగునీరు రోడ్డుపైకి చేరింది. రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. - కార్తిక్

✔ పూడిక తీయిస్తాం. నీరు సక్రమంగా ప్రవహించేలా చేస్తాం. త్వరలోనే పనులు చేపడతాం. - హరిబాబు, గ్రామ కార్యదర్శి

? లాం గ్రామ శివారులో ఈదురు గాలులకు చెట్టు విరిగి రహదారికి అడ్డంగా ఉంది. రాత్రి వేళ ప్రయాణికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ప్రమాదం పొంచి ఉంది. సంబంధిత అధికారులు స్పందించి చెట్టును తొలగించాలి. - కరిముల్లా

✔ ప్రయాణానికి అడ్డుగా ఉన్న చెట్టును పంచాయతీ కార్మికులతో తొలగిస్తాం. ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చేస్తాం.

- అరుణ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి, లాం

కాల్వల ప్రక్షాళన పనులపై చర్చ

దుగ్గిరాల: కాల్వలకు నిధులు ఏ మేరకు వచ్చాయి. ఏయే పనులు చేద్దాం? అంటూ డీసీ ఛైర్మన్ గొర్రెపాటి అనిల్‌కుమార్ శుక్రవారం జలవనరుల శాఖ ఏఈ లక్ష్మీనారాయణతో చర్చించారు. ప్రస్తుతం కాల్వలకు అత్యవసరంగా ఏయే అవసరాలున్నాయో ఏఈ ఆయనకు వివరించారు. డీసీ పరిధిలోని సాగునీటి యాజమాన్య సంఘాల అధ్యక్షులతో కూడా మాట్లాడుతున్నట్లు అనిల్ తెలిపారు.

తెదేపా గ్రామాధ్యక్షుడిగా వీరయ్య

రాజుపాలెం (పెదనందిపాడు) న్యూస్‌టుడే: రాజుపాలెం తెదేపా అధ్యక్షుడిగా కమ్మ వీరయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల పరిశీలకులు, జిల్లా తెదేపా అధికార ప్రతినిధి డి. శ్రీనివాసరావు, సైదుబాబు శుక్రవారం తెలిపారు. ఇతర కార్యవర్గ సభ్యులు కూడా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పేర్కొన్నారు.. ఏకగ్రీవ ఎన్నిక నివేదికను ఎమ్మెల్యే రామాంజనేయులకు అందజేయనున్నట్లు వారు తెలిపారు.

గాడిన పెడతారా.. నాడి పడతారా..

• ప్రారంభానికి నోచుకోని సీహెచ్‌సీ నూతన భవనం

• వైద్య పరికరాలున్నా అక్కరకు రాని వైనం

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే

☛ ప్రత్తిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో రక్త నిల్వల కేంద్రం ఏర్పాటుకు అవసరమైన యంత్ర సామగ్రి మూలన ఉంది. ఈ కేంద్రం ఏర్పాటుకు అవసరమైన గది లేకపోవడంతో ఈ యంత్రాలు నిరుపయోగంగా ఉన్నాయి. దీంతో కాన్పు కోసం వచ్చిన గర్భిణులను గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు రిఫర్ చేస్తున్నారు.

☛ ప్రత్తిపాడు సీహెచ్‌సీకి ఎక్స్‌రే యంత్రం రానుందని వైద్యులు తెలిపారు. కానీ దీన్ని సిద్ధం చేసేందుకు అవసరమైన గది లేదు. దీంతో రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి ప్రథమ చికిత్స చేసి గుంటూరు జీజీహెచ్‌కు రిఫర్ చేస్తున్నారు.

☛ వైద్యశాలలో 30 పడకలు ఉన్నప్పటికీ ఇన్ పేషంట్ వార్డులో కేవలం 10 పడకలు మాత్రమే ఏర్పాటు చేశారు. ఇదే హాలులో వైద్యులు, స్టాఫ్‌నర్సులు, ఓపీ కేంద్రం, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహిస్తున్నారు.

☛ అల్ట్రాసౌండ్ యంత్రం అందుబాటులో ఉంది. ఈ యంత్రం సిద్ధం చేసి పరీక్షలు చేసేందుకు గది లేదు. మందుల నిల్వలు, ఇతర సామగ్రి, బేబీ కేర్ సెంటర్ లేకపోవడంతో పలువురు ప్రైవేటు వైద్యశాలలను ఆశ్రయిస్తున్నారు.


అందుబాటులోకి రాని భవనం

నియోజకవర్గ కేంద్రం : ప్రత్తిపాడు	
వైద్యశాల: సామాజిక ఆరోగ్య కేంద్రం	
వైద్య నిపుణులు: 07	పీహెచ్‌సీలు: 07
జనాభా: 2.20 లక్షలు	

ప్రత్తిపాడులో ప్రత్యేక వైద్యులుంటే కీలకమైన 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రం ఉంది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో 2019లో ఈ వైద్యశాల అభివృద్ధికి రూ. 6.69 కోట్లు మంజూరయ్యాయి. ఒక పాత భవనం కూల్చేసి అదే భవనం స్థానంలో నూతన భవన నిర్మించారు. ఈ భవనాన్ని రెండవ అంతస్తును మరొక పాత భవనానికి లింకు చేశారు. 2020, జనవరిలో పనులు ప్రారంభించినా కరోనా కారణంగా ఆలస్యమయ్యాయి. చేసిన పనులకు గుత్తేదారుడికి గత వైకాపా ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో పనులు నిలిచాయి. తర్వాత నత్తనడకన సాగాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే డాక్టరు బూర్ల రామాంజనేయులు వైద్యశాలపై ప్రత్యేక దృష్టిసారించారు. వైద్యసేవలు మెరుగుపర్చేందుకు ఆకస్మిక తనిఖీలు చేపట్టి వైద్యులు విధులకు రాకపోవడం, మిగిలిన భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఉన్నతాధికారులతో చర్చించారు. మార్చి నెలాఖరు, ఏప్రిల్ నెలాఖరులోపు పనులు పూర్తి అవుతాయని జిల్లా అధికారులు చెప్పారు. మే నెల వచ్చినా పూర్తి కాలేదు. ఈ పనులు పూర్తయితే ప్రత్యేక వైద్యులతో మెరుగైన వైద్య సేవలు అందే అవకాశం ఉంది.

జూన్ తొలి వారంలో అందుబాటులోకి తెస్తాం..

ప్రత్తిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలోని చివరి దశ పనులను జూన్ తొలివారం లోగా పూర్తి చేయిస్తాం. ప్రస్తుతం పనులు చేపడుతున్నాం. సాధ్యమైనంత త్వరలోనే పూర్తి చేస్తాం. - సీవీ రమణ, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఏపీఎంఎస్ఐడీసీ, గుంటూరు.

వైద్య పరీక్షలు.. మందుల పంపిణీ

ముట్లూరు (వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: ముట్లూరు రామలింగేశ్వరస్వామి దేవాలయంలో కాటూరి వైద్య కళాశాల వైద్యుల బృందం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. మొత్తం 231 మంది ఉచిత వైద్య సాయం పొందారు. రోగులకు వైద్యులు ఉచితంగా మందులు అందించారు. 100 మందికి శస్త్రచికిత్సలు అవసరమని గుర్తించారు. ముట్లూరు నందమూరి యువసేన నాయకులు తోకల బస్వారావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

యోగాభ్యాసంతో ఆరోగ్యం

పెదనందిపాడు: ప్రజలు యోగాపై అవగాహన కల్పించాలని ఎంపీడీవో లక్ష్మీదేవి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మహిళా పోలీసులు, అంగన్వాడీ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. జూన్ 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రజలు అధిక సంఖ్యలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

కంటి వైద్య శిబిరం రేపు

కాకుమాను: కొండపాటూరులో యార్లగడ్డ జయప్రద, రామయ్య ఛారిటీస్ ఆధ్వర్యంలో ఆదివారం 26వ ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకుడు అంకమ్మ చౌదరి తెలిపారు. ఉదయం 9 గంటలకు వైద్య శిబిరం ప్రారంభం అవుతుందన్నారు. శంకర కంటి ఆసుపత్రి వైద్యులు సేవలందిస్తారని తెలిపారు.

భారత సైన్యానికి అండగా ఉంటాం


తుళ్లూరులో ర్యాలీ నిర్వహిస్తున్న రాజధాని రైతులు, మహిళలు, కూటమి నాయకులు

తుళ్లూరు, న్యూస్‌టుడే: తుళ్లూరులో కూటమి నాయకులు, కార్యకర్తలు, రాజధాని రైతులు, మహిళలు శుక్రవారం తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ‘జయహో భారత్’, ‘వందేమాతరం’, ‘భారత్ మాతాకీ జై’ అని పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం వీరజవాన్‌లకు నివాళులర్పించారు. అమరావతి ఐకాస నాయకుడు పువ్వాడ సుధాకర్ మాట్లాడుతూ పహల్గాంలో పర్యాటకులపై పైశాచిక దాడికి పాల్పడిన ముష్కరులను ‘ఆపరేషన్ సిందూర్’తో సైన్యం మట్టి కరిపించిందన్నారు. సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుని పాకిస్థాన్‌కు బుద్ధి చెబుతున్న ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటేలా భారతీయులంతా ఒక్కతాటిపై నిలవడం అభినందనీయమన్నారు. భారత సైన్యానికి అన్ని పరిస్థితుల్లో అండగా ఉన్నామని చాటేందుకు ఈ ర్యాలీ తలపెట్టామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వీరాంజనేయుని కల్యాణోత్సవం



తాడేపల్లి, న్యూస్‌టుడే: పవిత్ర కృష్ణాతీరాన ఉన్న దుర్గ గుడి దత్తత శ్రీమద్వీరాంజనేయ సమేత కోదండ రామస్వామివారి ఆలయంలో శుక్రవారం వీరాంజనేయస్వామి దివ్య కల్యాణ మహోత్సవాన్ని అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామివార్ల గ్రామోత్సవం కనులపండువగా సాగింది. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

బాలికలు విద్యలో రాణించాలి


గొట్టిపాడు: మాట్లాడుతున్న మాధవి

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: కిశోర బాలికలు చదువు మధ్యలో ఆపేయకుండా ఉన్నత విద్య వరకు చదవాలని ఐసీడీఎస్ సెక్టారు పర్యవేక్షకురాలు బి. మాధవి చెప్పారు. కిశోర వికాసం కార్యక్రమంలో వేసవి శిక్షణ సందర్భంగా మండలంలో ప్రత్తిపాడు, గొట్టిపాడు గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో శుక్రవారం సెక్టారు పర్యవేక్షకులు ఎస్. భారతి, బి. మాధవి కిశోర బాలికలకు ఉన్నత విద్య, నైపుణ్యాలు, కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. ఈ వయస్సులోనే జీవిత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు నిరంతరం పట్టుదలతో కృషి చేయాలని చెప్పారు. ఉన్నత విద్య, నైపుణ్యాలను పెంచుకుంటే లక్ష్యాలను సులభంగా చేరుకోవచ్చని అన్నారు. మహిళా సంరక్షణ కార్యదర్శులు అనిత రాణి, రజని, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గొర్రెల కాపరి హత్యపై దర్యాప్తు

వట్టిచెరుకూరు: కాకుమాను మండలంలోని వల్లూరు పంట పొలాల్లో హత్యకు గురైన శ్రీనివాసరావు కేసులో నిందితుల కోసం వట్టిచెరుకూరు పోలీసులు ముమ్మర దర్యాప్తు చేపట్టారు. వట్టిచెరుకూరు, కారంపూడిపాడు గ్రామాల్లో సీసీ కెమెరాల పుటేజీలను శుక్రవారం పరిశీలించారు. శ్రీనివాసరావు హత్య అనంతరం నిందితులు గొర్రెలతో సహా పరారై ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.

దారి దాటేదెలా.. అవస్థలు తీరేదెలా

పెదనందిపాడు, న్యూస్‌టుడే


పెదనందిపాడు: వరగాని-అన్నపర్రు వెళ్లే మార్గం

ప్రత్తిపాడు నియోజకవర్గంలోని వరగాని-అన్నపర్రు రహదారి గుంతలు పడి అధ్వానంగా మారింది. రెండు గ్రామాల్లో కలిపి 8వేల మంది వరకు నివసిస్తున్నారు. రోజూ ఈ రహదారిపై మండల కేంద్రమైన పెదనందిపాడుకు రావడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొప్పర్రు గ్రామం కూడా ఇదే మార్గంలో వెళ్లాల్సి ఉంటుంది. రోడ్డు దెబ్బతిని రాళ్లు పైకి లేచి ఉండడంతో రాత్రి సమయంలో ఈ రహదారిలో ద్విచక్రవాహనాలపై వెళ్లాలంటే ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు భయపడుతున్నారు. అధికారులు స్పందించి రహదారి అవస్థలు తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

వైకాపా నిర్లక్ష్యంతోనే..

అబ్బినేనిగుంటపాలెం-రావిపాడు రహదారి గుంతలు పడి వాహనాల రాకపోకలకు తీవ్ర అవస్థలు పడేలా మారింది. వైకాపా ఐదేళ్లలో ఈ రహదారి మరమ్మతులు పట్టించుకోకపోవడంతో రోడ్డంతా గుంతలు పడి రాకపోకల సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఎన్డీబీ పథకం ద్వారా 2019లో రహదారి మరమ్మతులు చేసేందుకు రూ. 12 కోట్లు మంజూరు చేశారు. కాని గతంలో చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో గుత్తేదారు ఈ మరమ్మతులకు ముందుకు రాలేదు.


పెదనందిపాడు: అబ్బినేనిగుంట పాలెం - రావిపాడు రోడ్డు ఇలా..

త్వరలోనే పనులు ప్రారంభిస్తాం

వరగాని-అన్నపర్రు రహదారి మరమ్మతులకు నాబార్డు ద్వారా రూ. 1.30 కోట్లు మంజూరయ్యాయి. త్వరలో టెండర్లు పిలిచి పూర్తి కాగానే పనులు ప్రారంభిస్తాం. అబ్బినేని గుంటపాలెం- రావిపాడు రహదారి (కాకుమాను మండలం వల్లూరు వరకు) మరమ్మతుల నిర్వహణకు రూ. 6కోట్లతో ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరు కాగానే మరమ్మతులు చేపడతాం. - సంజయ్‌కుమార్, ఆర్అండ్‌బీ ఏఈ, ప్రత్తిపాడు

వంతెన.. ఇంతేనా..!



ప్రత్తిపాడు నుంచి గొట్టిపాడు మీదుగా పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం బోయపాలెం, జాతీయ రహదారికి వెళ్లే రోడ్డు గుంతలతో అధ్వానంగా ఉంది. రాళ్లు లేచి రాకపోకలకు నరకయాతన పడుతున్నామని గొట్టిపాడు, గనికపూడి, పెదనందిపాడు మండలం కొప్పర్రు గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఇక్కడి వంతెన కూడా దెబ్బతింది. వేసవి పూర్తికావొస్తున్నా పనులు చేపట్టకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. - న్యూస్‌టుడే, ప్రత్తిపాడు

రోవర్ కిట్ వచ్చేసింది..!



గ్రామ కంఠంలోని గృహాలను, ఖాళీ స్థలాల కొలతలు నిర్ధారించేందుకు ప్రభుత్వం మండలానికి రోవర్ కిట్‌ను మంజూరు చేసింది. శుక్రవారం ఈ కిట్ మండల పరిషత్ కార్యాలయానికి చేరుకుంది. ఈ కిట్‌తో ఇళ్ల స్థలాల విస్తీర్ణం తెలుసుకుని ఆయా వివరాలను ఇళ్ల యజమానులకు కొలతలతో కూడిన పత్రాలను ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు. ఇవి స్థలాలు, ఇళ్ల క్రయవిక్రయాలకు, బ్యాంకు రుణాలు తీసుకునేందుకు కూడా పత్రాలను వినియోగించుకోవచ్చన్నారు. - న్యూస్‌టుడే, పెదనందిపాడు

ఐదు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

పెదకొండూరు (దుగ్గిరాల): పెదకొండూరు రీచ్ నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న 5 ట్రాక్టర్లను ఎస్సై వెంకటరవి ఆధ్వర్యంలో పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. వీటిని తహసీల్దార్‌కు అప్పగిస్తామని ఎస్సై చెప్పారు.

ముమ్మరంగా పూడిక తీత పనులు

మంత్రి లోకేశ్ ఆదేశాలతో చకచకా ..

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే


పనులను పరిశీలిస్తున్న కమిషనర్ అలీంబాషా, నాయకులు

వర్షాకాలం సమీపిస్తుండడం, ఇప్పటికే అకాల వానలు కురుస్తుండడంతో మంగళగిరి, తాడేపల్లి నగరపాలక అధికారులు డ్రెయిన్లలో పూడిక తీత పనులు చేపట్టారు. మంత్రి లోకేశ్ ఆదేశాల మేరకు శివారు కాలనీలు ముంపునకు గురికాకుండా ప్రణాళిక ప్రకారం వీటిని వేగవంతం చేశారు. ఇందుకోసం ప్రత్యేక సిబ్బందిని నియమించారు. గౌతమ్‌బుద్ధా రోడ్డుకు ఒకవైపున మేజర్ డ్రెయిన్‌లో ఎలాంటి ఆటంకాలు లేకుండా పనులు పూర్తి చేశారు. మంగళగిరి కొండపై నుంచి వచ్చే వర్షపు నీరంతా భారీగా దీని గుండా వెళుతుంది.

వివరాలిలా..

నగరంలో విస్తరించిన డ్రెయిన్లు : 609.73 కి.మీ
నేటి వరకు పూడిక తొలగించినవి: 342.85 కి.మీ
వెచ్చించిన నిధులు రూ.28 లక్షలు

గత వైకాపా ప్రభుత్వ హయంలో పూడిక తొలగింపుపై దృష్టిసారించలేదు. దీని వల్ల కొద్దిపాటి వర్షానికే రహదారిపై మురుగు చేరి ప్రజలు నరకం చూశారు. ప్రస్తుత ప్రభుత్వం డ్రెయిన్ల ప్రక్షాళనకు నడుంబిగించింది. నెల రోజుల్లో అన్ని పనులను పూర్తి చేస్తామని నగరపాలక కమిషనర్ అలీంబాషా తెలిపారు.

పెదపరిమిలో ఉచిత వైద్యశాల ప్రారంభం

తుళ్లూరు, న్యూస్‌టుడే: ఆరోగ్య భారత్ నిర్మాణంలో స్వచ్ఛంద సేవా సంస్థల భాగస్వామ్యంతోనే ఆరోగ్యం, సామాజికాభివృద్ధి సాధ్యమని పిల్లల వైద్య నిపుణుడు డా. రఘురామిరెడ్డి అన్నారు. ముమ్మా చినబాపిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం పెదపరిమిలో ముమ్మా శివనాగేంద్రమ్మ ఉచిత వైద్యశాలను ప్రారంభించారు. అనంతరం వైద్యురాలు డా. విద్యావతి వైద్య సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన ఆరోగ్య అవగాహన సమావేశంలో ముఖ్యఅతిథి డా. రఘురామిరెడ్డి మాట్లాడుతూ గత 28 సంవత్సరాలుగా చినబాపిరెడ్డి ట్రస్టు ఉచిత భోజన, వసతి సౌకర్యాలు కల్పిస్తూ నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ అందించటం అభినందనీయమని తెలిపారు. వయోవృద్ధులకు అతి తక్కువ రుసుముతో ట్రస్ట్ వృద్ధాశ్రమంలో వసతి కల్పిస్తున్నారని కొనియాడారు. మాజీ సర్పంచి భాష్యం సాంబశివరావు, ట్రస్ట్ కోఆర్డినేటర్ మున్నంగి సాంబిరెడ్డి, నంబూరు బాబూరావు, నరసింహారావు, వంగా సాంబిరెడ్డి, ముమ్మా పూర్ణలత, కోటి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జూన్ నాటికి చెరువుల అభివృద్ధి పనులు పూర్తి


కంపోస్టు పిట్‌ను పరిశీలిస్తున్న డ్వామా పీడీ వి.శంకర్

పెదనందిపాడు, న్యూస్‌టుడే: ‘పల్లె పుష్కరిణి’ కింద జిల్లాలో 70 తాగునీటి చెరువులు అభివృద్ధి చేయనున్నట్లు డ్వామా పీడీ వి. శంకర్ అన్నారు. పెదనందిపాడు మండలం కట్రపాడు, నాగులపాడులలో శుక్రవారం ఆయా చోట్ల పనుల పురోగతిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షం కురిసిన కారణంగా పనులకు ఆటంకం ఏర్పడిందని, జూన్ చివరి నాటికి చెరువు పూర్తి చేస్తామని చెప్పారు. ఉద్యాన పంటలు పండించదలిచిన అర్హులైన రైతులు దరఖాస్తులు అందిస్తే తగిన సహాయం అందుతుందన్నారు. మునగ సాగు చేసేందుకు రైతులు ఆసక్తి చూపాలని కోరారు. పంట కుంతలు, కంపోస్టు పిట్‌లు ఏర్పాటుకు రైతులు, ప్రజలు ముందుకు రావాలన్నారు. ఆయన వెంట ఎంపీడీవో లక్ష్మీదేవి, ఏపీవో సాంబశివరావు, కార్యదర్శి పృథ్వీ తదితరులున్నారు.

తిక్కిరెడ్డిపాలెం(ప్రత్తిపాడు), న్యూస్‌టుడే: ప్రతి గ్రామంలో పాడి రైతులు ఎరువు తయారీకి వర్మీకంపోస్టు గుంతలను తీయించుకోవాలని డ్వామా పీడీ వి. శంకర్ కోరారు. తిక్కిరెడ్డిపాలెంలో పాడి రైతులకు ఉపాధి హామీ ద్వారా మంజూరైన గుంతలను కూలీలతో తీయించారు. వాటిని శుక్రవారం పీడీ పరిశీలించారు. సర్పంచి మాకినేని జగన్‌మోహన్‌రావు పాల్గొన్నారు.

‘చలో విజయవాడ’ను జయప్రదం చేయండి


గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న చాంద్‌బాషా, సిబ్బంది

తాడికొండ, న్యూస్‌టుడే: విజయవాడలో జూన్ 5న జరగనున్న రాష్ట్ర 3వ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు చాంద్‌బాషా తెలిపారు. మేడికొండూరులో ఆయన అధ్యక్షతన శుక్రవారం ఉద్యోగుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమావేశంలో ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటారని తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని మద్దతు తెలియజేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గోడపత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పోతురాజు, కార్యదర్శి దాసు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రాంగణ ఎంపికల్లో ప్రతిభ

చౌడవరం (ప్రత్తిపాడు), న్యూస్‌టుడే: చౌడవరంలోని ఆర్వీఆర్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాల(అటానమస్)లో గ్రాన్యూల్స్ ఇండియా సంస్థ శుక్రవారం నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో కళాశాలకు చెందిన 13మంది కెమికల్ విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల అధ్యక్షుడు డా. రాయపాటి శ్రీనివాస్ చెప్పారు. వీరికి రూ. 3లక్షల ప్యాకేజీతో ఉద్యోగాలు సాధించారని అన్నారు. 20254-25 ఏడాదికి 822 మంది వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు సాధించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్, అకడమిక్ అండ్ ఆర్అండ్‌డి డైరెక్టర్ డా. కె. రవీంద్ర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి, కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, కళాశాల ఉపాధ్యక్షుడు జాగర్లమూడి మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఏడేళ్లుగా ఇంతే.. పట్టించుకోరంతే..!



ప్రత్తిపాడు గొట్టిపాడు రోడ్డు ఎస్సీ ఏరియాలోని ఎల్ఈ ప్రాథమిక పాఠశాలలో 90 మంది వరకు విద్యార్థులున్నారు. రెండు గదులు, పంచలో ఇరుకు గదుల్లో కూర్చొబెట్టి తరగతులు నిర్వహిస్తున్నారు. 2016లో ఈ పాఠశాలకు సమీపంలోని ఎస్టీ కాలనీ నుంచి విద్యార్థులు వస్తున్నారని గుర్తించి ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం పక్కన రెండు గదుల నిర్మాణం కోసం దాదాపు రూ. 13 లక్షలు మంజూరు చేసింది. గుత్తేదారుడు నిర్మాణం చేపట్టాక అప్పటి ప్రభుత్వం బిల్లులు చెల్లించడంలో ఆలస్యం కావడం, ప్రభుత్వం మారడంతో పనులు మధ్యలోనే నిలిచాయి. 2019లో వైకాపా ప్రభుత్వం నాడు-నేడు-1 ద్వారా నిధులు మంజూరు కావడంతో పాఠశాల ప్రధాన భవనాలకు మరమ్మతులు చేయించారు. మిగిలిన నిధులను వెనక్కి పంపారు. గత తెదేపా ప్రభుత్వం ప్రారంభించిన ఈ భవనాన్ని పూర్తి చేసేందుకు వైకాపా నాయకులు చొరవ చూపలేదు. విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిసినా పట్టించుకోలేదు. దీంతో ఎస్టీకాలనీలోని దాదాపు 35 మంది పిల్లలు బడికి దూరం అయ్యారు. ఈ భవనం పూర్తి చేస్తే, ఒక ఉపాధ్యాయుడిని నియమించి వీరందరికి ఈ భవనంలోనే తరగతుల బోధన చేయవచ్చు. - ప్రత్తిపాడు, న్యూస్‌టుడే

ప్రయోజనం లేదు.. ప్రచారమే..



జగనన్న కాలనీ పేరుతో తాడికొండ మండలం దామరపల్లి గ్రామంలో వైకాపా హయాంలో పేద ప్రజలకు ఇంటి స్థలాలు మంజూరు చేశారు. కానీ అక్కడ ఎలాంటి మౌలిక వసతులు కల్పించ లేదు. దీంతో నిర్మించిన గృహాల్లో ఎవరూ ఉండడం లేదు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో ముళ్ల చెట్లు దట్టంగా పెరిగాయి. వర్షం పడితే తటాకాన్నితలపిస్తోంది. ప్రభుత్వం చొరవ తీసుకుని లబ్ధిదారులకు మేలు చేకూర్చాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, తాడికొండ

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

తాడేపల్లి, న్యూస్‌టుడే: తాడేపల్లి పద్మశాలి బజారులో మహబూబ్ సుభాని(50) ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు శుక్రవారం తెలిపారు. ఇంట్లో శ్లాబ్‌కు ఉన్న ఇనుప రింగ్‌కు ఉరివేసుకుని ఉండటాన్ని గుర్తించినట్లు తెలిపారు. మృతదేహం కుళ్లిపోయి ఉందని రెండు రోజుల క్రితం సంఘటన జరిగి ఉండవచ్చని బావిస్తున్నట్లు చెప్పారు. మృతదేహాన్ని మంగళగిరి ప్రభుత్వ వైద్యశాల శవాగారానికి తరలించినట్లు తెలిపారు. కారణాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

సర్టిఫికెట్ పోయినది

పరిశా జ్యోత్స్న తండ్రి: సాంబయ్య డోర్ నెం: 10-110 చిలుపూరు గ్రామము దుగ్గిరాల మండలం గుంటూరు జిల్లా వారికి S.K.V.S. హైస్కూల్ చిలుపూరు గ్రామము వారు మార్చి 2019, SSC Marks Certificate Original Roll No: 1915122847 యిచ్చియున్నారు. సదరు సర్టిఫికెట్ ది.18.05.2025న తుమ్మపూడి నుండి తెనాలి బస్సులో వెళ్ళుచుండగా సర్టిఫికెట్ పుస్తు కవరు పోయినది. ఎంత వెదికినను దొరకలేదు. ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్సులో యివ్వగలరు.

పరిశా జ్యోత్స్న, తండ్రి: సాంబయ్య, చిలుపూరు గ్రామము, సెల్: 8309660135.

(c) eenadu

చూశారు.. చేశారు

పొన్నూరు: గుంటూరు - బాపట్ల ప్రధాన రహదారిలో సిద్ధార్థనగర్ సమీపంలో ప్రధాన రహదారిపై ఏర్పడిన గొయ్యి ప్రమాదకరంగా మారిందని, రాకపోకలు సాగించే సమయంలో వాహనదారులు ఆందోళన చెందుతున్నారని ఈ నెల 9న 'ప్రమాదకర గుంత.. రాకపోకలకు చింత' అనే శీర్షికతో 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. ఈ నేపథ్యంలో రోడ్లు భవనాలశాఖ అధికారులు స్పందించారు. రహదారిపై ఏర్పడిన గొయ్యికి మరమ్మతులు చేశారు.

రీ-సర్వేపై పెదరావూరులో గ్రామసభ నేడు

తెనాలి టౌన్: తెనాలి మండలం పెదరావూరులో శనివారం రీ-సర్వేపై గ్రామ సభ నిర్వహించనున్నట్లు తహసీల్దార్ గోపాలకృష్ణ తెలిపారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు గ్రామ సభ ఉంటుందని, రైతులు తప్పనిసరిగా హాజరై రీ-సర్వేలో నమోదైన వివరాలను సరి చూసుకోవాలని, సమస్యలు ఉంటే అప్పీలు చేసుకోవాలని కోరారు.

తెనాలి

•తెనాలి •పొన్నూరు

వైభవంగా హనుమ జయంత్యుత్సవాలు

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: హనుమత్ జయంత్యుత్సవాలు పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా అర్చకులు శుక్రవారం మన్యుసూక్త హోమం, చాలీసా పారాయణం, జంబీర పండ్లతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు.

తెనాలి మార్కెట్ యార్డులో..

నిమ్మకాయల ధరలు రూ.. (క్వింటా)



అత్యధికం: 3,800
అత్యల్పం: 2,000
సగటు: 3,000

- న్యూస్‌టుడే, తెనాలి టౌన్

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

? తెనాలి రామలింగేశ్వరపేట ముదిగొండ వారి వీధిలో నివాస గృహాల నడుమ నిర్వహణ లేని ఖాళీ స్థలంలో పిచ్చి చెట్లు బాగా పెరిగిపోయి పాములు, పురుగులు చేరి ఇళ్లలోకి వస్తున్నాయి. ఇప్పటికి చాలా సార్లు మున్సిపల్ సిబ్బందికి ఫిర్యాదులు చేశాం. -రాము, రామలింగేశ్వరపేట

✔ సంబంధిత స్థల యజమానితో మాట్లాడి సమస్య పరిష్కరిస్తాం.

? తెనాలి పాత ప్రభుత్వ వైద్యశాల ఎదురు రోడ్డు మలుపు వద్ద రోడ్డు గుంతల వల్ల వాహనాలు జారుతున్నాయి. -సూర్యనారాయణ, కొత్తపేట.

✔ సమస్య పరిష్కరిస్తాం. (పై ప్రశ్నలకు పురపాలక కమిషనర్ బి.శేషన్న సమాధానాలు ఇచ్చారు) -న్యూస్‌టుడే, తెనాలి టౌన్

? పొన్నూరు పట్టణ పరిధిలోని 29వ వార్డులో సిమెంటు రహదారి నిర్మించలేదు. రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. -షేక్ రియాజ్, 29వ వార్డు ✔ నిధులు మంజూరు కాగానే సిమెంటు రహదారి నిర్మిస్తాం. - జంగం అప్పర, సహాయ ఇంజినీరు.

? పొన్నూరు పట్టణ పరిధిలోని జీబీసీ రహదారిలో మురుగునీటి కాలువలో వ్యర్థాలు పేరుకుపోయాయి. దుర్వాసన వస్తుంది. -శివకుమార్, జీబీసీ రహదారి ✔ వ్యర్థాలను తొలగించే విధంగా చర్యలు తీసుకుంటాం.- శ్రీనివాసరావు, ప్రజారోగ్యశాఖాధికారి. - న్యూస్‌టుడే, పొన్నూరు

స్పందనకు వందనం

★ తెనాలి పట్టణ కొత్తపేట దావులూరి వారి రోడ్డులో తరుచూ వీధి దీపాల సమస్యలు కొనసాగుతున్నాయని స్థానికులు ఈ నెల 23న మేమున్నాం... మీకు తోడుగా ద్వారా మున్సిపల్ అధికారులకు తెలియజేయగా సత్వరం స్పందించిన సిబ్బంది సాంకేతిక సమస్యలు గుర్తించి ల్యాడర్ వాహనం ద్వారా మరమ్మతులు పూర్తి చేశారు. వీధి దీపాలు వెలిగించారు. ★ తెనాలి నాజరుపేట చెరువు వారి వీధిలో విద్యుత్తు తీగలపై చెట్ల కొమ్మలు వాలిపోయి తరుచూ సరఫరాకు అంతరాయం కలుగుతుందని స్థానికులు ఈ నెల 21న విద్యుత్తు అధికారులకు తెలియజేయగా స్పందించిన సిబ్బంది కొమ్మలను తొలగించి సమస్య పరిష్కరించారు. ★ 'మేమున్నాం.. మీకుతోడుగా' శీర్షిక ఈనాడులో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ★ పట్టణ పరిధిలోని 2వ వార్డు శివారులో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. ★ క్యాబిన్‌పేటలో పొంగిపోయిన మురుగు కాలువ బాగు చేయించారు. -న్యూస్‌టుడే, తెనాలి టౌన్, పొన్నూరు

ఏపీపీగా వెంకటసాంబశివరావు బాధ్యతల స్వీకరణ



తెనాలి టౌన్: తెనాలి 11వ జిల్లా అదనపు న్యాయస్థాన ఏపీపీగా సీనియర్ న్యాయవాది మారౌతు వెంకటసాంబశివరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. తెనాలి బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బేతాళ ప్రభాకర్, హరిదాసు గౌరీశంకర్, ఉపాధ్యక్షుడు అన్నం పిన్నారావు, ఇతర సభ్యులు ఆయన్ని అభినందించారు.

పనుల పునరుద్ధరణ ఎప్పటికో..?

✦ వైకాపా హయాంలో నిర్లక్ష్యం
✦ ఇళ్ల స్థలాల లబ్ధిదారులకు కష్టాలు

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే

వైకాపా హయాంలో తెనాలి పట్టణ పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసిన ప్రభుత్వ లేఅవుట్లలో కనీస సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించింది. అంతర్గత రోడ్ల నిర్మాణం, ఇప్పటికే వేసిన వాటి మరమ్మతులు, మెరకకు, కల్వర్టుల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి సకాలంలో నిర్మించకుండా వదిలేశారు. ఈ ప్రభావం వాటి నిర్మాణంపై పడి పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం ఆ పనులు రద్దు చేసింది. రహదారులు లేక లబ్ధిదారులు సొంత గృహాలు నిర్మించుకోవడానికి నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

☛ గృహ నిర్మాణాలు, అంతర్గత రోడ్ల తదితర పనులకు వేసవి కాలం అనుకూలం. రద్దు చేసిన పనులు పునరుద్ధరించి సకాలంలో పూర్తి చేయకపోవడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు.

☛ రద్దు చేసిన 15 అంతర్గత రోడ్లు, మూడు కల్వర్టులు, మూడు మెరక పనుల విలువ రూ.7.33 కోట్లు. ఈ ప్రభావంతో 9,914 ఇళ్లకుగాను కేవలం 1,174 మాత్రమే పూర్తయ్యాయి. వీటికి గాను రూ.61.05 కోట్లు ఖర్చు చేశారు. మిగిలిన ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయి.

☛ రద్దు చేసినవి.. స్లాబు కల్వర్టులు పెదరావూరు-2 (రూ.18 లక్షలు), పెదరావూరు-1 (రూ.40లక్షలు), నేలపాడు-2 (రూ.25 లక్షలు). మెరక పనుల పెదరావూరు-1 (రూ.40లక్షలు), నేలపాడు-1 (రూ.47లక్షలు).



పెదరావూరులో మెరక వేయకుండానే నిర్మించిన ఇళ్లు



నేలపాడు-2 లేఅవుట్ వేయని రోడ్డు

ఇళ్ల వివరాలు ఇలా..

లేఅవుట్	ప్లాట్లు	మంజూరు ఇళ్లు	రద్దుచేసిన అంతర్గత రోడ్లు (రూ.లలో)
నేలపాడు 1	5,715	2,131	1.78 కోట్లు (8 పనులు)
నేలపాడు 2	1,982	1,725	1.24 కోట్లు (ఒక పని)
బుర్రిపాలెం	9,812	3,223	33 లక్షలు (ఒక పని)
పెదరావూరు-1	3,792	1,802	2 కోట్లు (4 పనులు)
పెదరావూరు-2	2,603	1,033	21 లక్షలు (ఒక పని)

ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాం

ప్రభుత్వ లేఅవుట్లలో రద్దు చేసిన అంతర్గత రోడ్లు, కల్వర్టులు, మెరక పనులకుగాను కొత్తగా రూపొందించిన అంచనాల పనుల ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించాం. వీటి ఆవశ్యకత గురించి స్పష్టంగా తెలియజేశాం. ప్రభుత్వ ఆదేశాల రావడమే ఆలస్యం టెండర్లు పిలిచి గుత్తేదార్లను ఎంపిక చేసి పనులు చేపడతాం. వీటిలో ఇప్పటికే వేసిన రోడ్ల పరిధిలో గల ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. త్వరలో పూర్తయిన వాటిలో లబ్ధిదారులు గృహ ప్రవేశాలు చేయనున్నారు.

-వై.భాస్కరరావు. ఈఈ గృహ నిర్మాణ సంస్థ తెనాలి

ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్

పొన్నూరు, న్యూస్‌టుడే: కష్టకాలంలో ఉన్న ప్రతి తెదేపా కార్యకర్తకు అండగా ఉంటానని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి పొన్నూరు మండల పరిధిలోని చింతలపూడిలో నిర్వహించిన మినీ మహానాడుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత వైకాపా పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాల్లో అనేక అవినీతి అక్రమాలు జరిగాయని విమర్శించారు. సమన్వయంతో పనిచేసి తెదేపా అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పొన్నూరు నియోజకవర్గ పరిధిలో సుమారు 30 కాలనీలు 22ఎలో ఉన్నాయని, వాటిపై రాష్ట్ర రెవెన్యూ కమిటీ సమావేశంలో చర్చించమని తెలిపారు. 22ఎ లో ఉండడం వల్ల ఆ కుటుంబాలు అనేక ఇబ్బందులు పడుతున్నాయని, ఆ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. వచ్చే నెల నుంచి గ్రామాలు, పట్టణాల్లో పర్యటించి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో కీలక పదవులను నెల రోజులు లోపు భర్తీ చేస్తామని ప్రకటించారు. అనంతరం మినీ మహానాడులో 11 అంశాలపై తీర్మానం చేసినట్లు ఆయన చెప్పారు.

బాధిత కుటుంబాలకు చెక్కుల అందజేత

గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని బుడంపాడు వద్ద జరిగిన రహదారి ప్రమాదంలో అల్లశెట్టి అరుణ, కుర్రా నాంచారమ్మ, తోట సీతారావమ్మ మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ.5 లక్షలు చొప్పున ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ చెక్కులు అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. తెదేపా నేతలు వడ్రాణం హరిబాబు, మదాల వెంకటేశ్వరరావు, రామారావు, బండ్లమూడి బాబురావు, మైలా వెంకటరామరాజు, వలివేటి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల నుంచి అర్జీల స్వీకరణ



తెదేపా నాయకులకు సమస్య విన్నవిస్తున్న దివ్యాంగుడు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి తెదేపా కార్యాలయంలో శుక్రవారం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. దివ్యాంగ పింఛను నిలిపివేశారని, ఇంటిలో అద్దెకు దిగిన వారు అద్దె కట్టకుండా, ఖాళీ చేయకుండా ఇబ్బంది పెడుతున్నారని, రేషన్ కార్డులు తదితర అంశాలపై మొత్తం 14 అర్జీలు వచ్చాయి. తెదేపా నాయకులు తాడిబోయిన హరిప్రసాద్, కేసన కోటేశ్వరరావు, ఖుద్దూస్, మహేష్, శేషగిరిరావు, వెంకయ్యచౌదరి, శ్రీనివాస్, హరికృష్ణ తదితరులు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. సంబంధిత విభాగాలకు పంపి పరిష్కరించేలా చూస్తామని హామీ ఇచ్చారు.

ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలకు ఆదరణ



కరపత్రాలను విడుదల చేస్తున్న రాజకుమారి, డాక్టర్ శారద తదితరులు

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: ప్రజారోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధతో డాక్టర్ శారద చేస్తున్న నిరంతర కృషి అభినందనీయమని రాష్ట్ర మహిళా కమిషనర్ మాజీ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి పేర్కొన్నారు. శారదా సర్వీస్ సొసైటీ, కిమ్స్, చక్ర క్యాన్సర్ ఆసుపత్రి వారు సంయుక్తంగా శుక్రవారం తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్, తదితర పరీక్షల కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఇప్పటికే వ్యాధిరహిత తెనాలి అనే సంకల్పంతో పని చేస్తూ చక్కటి సత్ఫలితాలు సాధించారని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య అక్షరాస్యత కరపత్రాన్ని విడుదల చేశారు. 200 మంది స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నట్లు డాక్టర్ శారద తెలిపారు. తహసీల్దార్ కె.వి.గోపాలకృష్ణ, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన జీవనానికి నమస్తే పథకం దోహదం



మాట్లాడుతున్న కమిషనర్ శేషన్న, పక్కన ఛైర్‌పర్సన్ రాధిక, సహాయ కమిషనర్ లక్ష్మీపతి తదితరులు

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: పట్టణంలో వ్యర్థాలు ఏరుకునే కార్మికుల మెరుగైన జీవనం గడపడానికి నమస్తే పథకం (నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకో సిస్టమ్) దోహదపడుతుందని మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, కమిషనర్ బండి శేషన్న పేర్కొన్నారు. వీరు శుక్రవారం ఆ కార్మికుల వివరాలు నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృత్తి పరమైన గుర్తింపు కార్డులు, ఆరోగ్య రక్షణ కిట్లు, చదువుకునే పిల్లలకు ఉపకార వేతనాలు, ఆరోగ్య ఇన్సూరెన్స్, నైపుణ్య శిక్షణ ఇస్తారని, ఇవన్నీ సాధికారతను కల్పిస్తాయని పేర్కొన్నారు. సహాయ కమిషనర్ లక్ష్మీపతి, ఆరోగ్యాధికారిణి డాక్టర్ నిర్మల, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ జిల్లా సమన్వయకర్త అనిల్‌కుమార్, ఆర్వో హేమలత, నిర్మల, రజనీ, లిఖిత్, వినీల్ పాల్గొన్నారు.

చిన్నారుల మనోవికాసానికి ఓపెన్‌స్కూల్ దోహదం

కొల్లిపర, న్యూస్‌టుడే: చిన్నారులు విమర్శనాత్మకంగా ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి, నైపుణ్యాల పెంపునకు ఓపెన్‌స్కూల్ దోహదపడుతుందని ఐసీడీఎస్ సీడీపీవో సునీత అన్నారు. అత్తోట అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. వేసవి సెలవులు చిన్నారుల్లో మనోవికాసానికి పాఠశాల విద్య ఉపకరిస్తుందని సూచించారు. సామాజిక ఆర్థిక అసమానతలు తొలగించేందుకు, ఆర్థిక అసమానతలను జయించేందుకు ప్రాథమికవిద్య అనివార్యమని పేర్కొన్నారు.

తూటుకాడ తొలగించరూ..



వేలాది ఎకరాలకు సాగునీరందించే బూతిమిల్లి కాలువలో తూటుకాడ తొలగింపు, పూడిక తీత పనులు చేపట్టలేదని కొల్లిపర మండల రైతులు వాపోతున్నారు. కొద్దిపాటి నీటి విడుదలకే పంటకాలువ పొంగిపొర్లుతోందని, పనులు చేపట్టకుంటే పంటకాలం నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షాలు కారణంగా తూటుకాడ బలంగా పెరిగిందని, యంత్రాల సాయంతో తొలగింపు పనులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కొల్లిపర

బోర్డు ఏర్పాటు చేయండి మహాప్రభో..



పొన్నూరు ప్రభుత్వ వైద్యశాలలో పురుషులు, మహిళలు కోసం వేర్వేరుగా మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. పురుషులు వెళ్లే మరుగుదొడ్ల వద్ద పురుషులు అని బోర్డు ఏర్పాటు చేశారు. మహిళలు వెళ్లే మరుగుదొడ్ల ప్రధాన ద్వారం వద్ద ఏర్పాటు చేసిన బోర్డు కొంత కాలం కింద పాడైపోయింది. అప్పటి నుంచి బోర్డు ఏర్పాటు చేయలేదు. అటో.. ఇటో.. ఐతే ఏమైనా ఉందా అని మహిళా ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బోర్డును ఏర్పాటు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పొన్నూరు

రోడ్డు మధ్యలో గుంత



తెనాలి పట్టణ బుర్రిపాలెం రోడ్డులో ఇటీవల రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. స్థానిక శివాజీ చౌక్ మలుపులోని పెట్రోల్ బంక్ వరకు వచ్చి రోడ్డు నిర్మాణం ఆగిపోయింది. ఇటు వైపు వీధి మలుపు, అటు రోడ్డు మధ్య కొంత భాగం అలానే గుంతలా ఉండిపోయింది. వర్షాలకు నీరు, చెంతనే ఉన్న కాలువ మురుగు చేరి అధ్వానంగా తయారైంది. దానికి తోడు దోమలు, దుర్వాసన, ప్రమాదాలతో పరిస్థితి ఇబ్బందికరంగానే ఉంది. అధికారులు సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, తెనాలి టౌన్

అందుబాటులోకి డిస్‌ప్లే బోర్డులు

ఈనాడు కథనానికి స్పందన

పొన్నూరు, న్యూస్‌టుడే: గతంలో తెదేపా అధికారంలో ఉన్నప్పుడు మంగళగిరి, తెనాలి, గుంటూరు, పొన్నూరు రైతు బజార్లలో డిస్‌ప్లే బోర్డులు అందుబాటులోకి తెచ్చారు. అందులో ఎప్పటికప్పుడు కూరగాయల ధరలు ప్రదర్శించారు. గత వైకాపా పాలనలో డిస్‌ప్లే బోర్డులు మూలకు పడేశారు. దీంతో ధరలపై నియంత్రణ లేకపోవడంతో కొంత మంది వ్యాపారులు ధరలు పెంచి విక్రయాలు చేశారు. డిస్‌ప్లే బోర్డులు పనిచేయడం లేదని గతేడాది నవంబరు 4న 'చూసినా..కనిపించవు' అనే శీర్షికతో ఈనాడులో కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి అధికారులు స్పందించారు. ఒక్కో డిస్‌ప్లే బోర్డు మరమ్మతులకు రూ.లక్ష కేటాయించారు. ఆ నిధులతో బోర్డులను అందుబాటులోకి తెచ్చారు. దీంతో వినియోగదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలకు తరలిరావాలి

తెనాలి (కొత్తపేట): వచ్చేనెల 5న విజయవాడలో నిర్వహించనున్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలకు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పింఛన్‌దారులు రావాలని సంఘం నాయకులు కోరారు. వారు శుక్రవారం పాత ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో సమావేశాల గోడ పత్రికలను ప్రదర్శించారు. కార్యక్రమంలో సంఘం తెనాలి యూనిట్ ప్రధాన కార్యదర్శి డి.సుధీర్, ఉపాధ్యక్షుడు డి.శ్రీనివాసరావు, దుగ్గిరాల యూనిట్ అధ్యక్షుడు ఎ.చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

కళ్ల ముందు కనిపిస్తున్నా పట్టించుకునేదెవరు?



మున్సిపల్ కార్యాలయం ఎదురు భవంతి చెంతనే వీధి దీపాల విద్యుత్తు మీటరు చాలా కిందగా తీగలు వేలాడుతూ ప్రమాదకరంగా ఉంది. దీని ముందు నుంచే అధికారుల రాకపోకలు సాగుతూ ఉంటాయి. స్థానికులు, వ్యాపారులు పలుమార్లు మున్సిపల్ సిబ్బంది దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. అయినా ఫలితం లేదు. ఇప్పటికైనా పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, తెనాలి టౌన్

విజ్ఞాన్స్ విద్యార్థులకు రాష్ట్రస్థాయి అవార్డులు



విజేతలతో ఉపకులపతి నాగభూషణ్

పొన్నూరు, న్యూస్‌టుడే: విజ్ఞాన్స్ యూనివర్సిటీకి చెందిన డి.నరేంద్రనాథ్, చల్లా సంజనాకు రాష్ట్రస్థాయి అవార్డులు లభించాయని ఉపకులపతి పి.నాగభూషణ్ శుక్రవారం పేర్కొన్నారు. ఈ నెల 22వ తేదీన అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర పర్యావరణ కాలుష్య నియంత్రణ కేంద్రం, విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని రసాయనశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఇటీవల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, ఫొటోగ్రఫీ, పోటీలు నిర్వహించి కేంద్ర పర్యావరణ కాలుష్య నియంత్రణ కేంద్రానికి పంపించినట్లు ఆయన తెలిపారు. ఈ పోటీల్లో చల్లా సంజనా (పెయింటింగ్), డీ.నరేంద్రనాథ్ (ఫొటోగ్రఫీ) ప్రథమ స్థానంలో నిలిచారని చెప్పారు. ఈ నెల 22వ తేదీన విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చేతుల మీదుగా విద్యార్థులు అవార్డులు అందుకున్నారని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులను విజ్ఞాన్స్ విద్యాసంస్థల అధ్యక్షుడు లావు రత్తయ్య, వైస్‌ఛైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు తదితరులు అభినందించారు.

జయహో భారత్



ఉప్పలపాడులో తిరంగా యాత్రలో విద్యార్థులు



పొన్నూరులో..

పొన్నూరు, న్యూస్‌టుడే: ఆపరేషన్ సిందూర్ విజయాన్ని పురస్కరించుకొని పొన్నూరులో శుక్రవారం తిరంగా యాత్ర నిర్వహించారు. కూటమి నేతలు భారీగా పాల్గొని అమరవీరులకు నివాళులు అర్పించారు. పొన్నూరు ఐలెండు సెంటరు నుంచి తహసీల్దారు కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన జవాన్ మురళీ నాయక్‌కు కూటమి నేతలు నివాళులర్పించారు.

ఉప్పలపాడు (పెదకాకాని), న్యూస్‌టుడే: ఆపరేషన్ సిందూర్ విజయాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఉప్పలపాడులో స్థానిక ఎమ్‌జీఐ ఐటీఐ కళాశాల విద్యార్థులు తిరంగా యాత్ర నిర్వహించారు. ప్రిన్సిపల్ ఇమ్మానియేల్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

రీ-సైక్లింగ్ ప్లాస్టిక్ వస్తువుల వినియోగం తగ్గించండి



ప్రయాణికులకు అవగాహన కలిగిస్తున్న రైల్వే స్టేషన్ మేనేజర్ వెంకట రమణ

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఒకసారి వాడి పారేసే పల్చటి ప్లాస్టిక్ సంచులు, ఇతర వస్తువులు రీ-సైక్లింగ్‌కు కూడా పనికిరావని, వాటి వల్ల భూమికి, పర్యావరణానికి తీవ్ర నష్టమని తెనాలి రైల్వేస్టేషన్ మేనేజర్ వెంకటరమణ పేర్కొన్నారు. అవకాశం ఉన్నంత వరకు వాటిని వాడవద్దని కోరారు. పర్యావరణ పక్షోత్సవాల్లో భాగంగా తెనాలి రైల్వే స్టేషన్లో శుక్రవారం వన్‌టైమ్‌యూజ్ వస్తువులపై ప్రయాణికులు, సిబ్బందికి అవగాహన కలిగించారు. హెల్త్ ఇన్‌స్పెక్టర్ అనీల్‌కుమార్, ఆర్‌పీఎఫ్ సీఐ హీరాసింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయమా..? వ్యాపార కేంద్రమా..?

మార్కెటింగ్ వ్యాపారం చేస్తున్న మండల అధికారి

పొన్నూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఓ అధికారి విధుల కన్నా.. మార్కెటింగ్ వ్యాపారానికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. పొన్నూరు మండల పరిషత్తు కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఓ అధికారి ప్రైవేటు మార్కెటింగ్ వ్యాపారం చేస్తున్నారు. అధికారి వద్దకు వివిధ పనులు నిమిత్తం సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు వస్తుంటారు. ఆ సమయంలో గ్యాస్‌కు సంబంధించిన, గుండె, చక్కర వ్యాధులకు, బరువు తగ్గడం, పెరగడం కోసం మందులు, సబ్బులు, వివిధ రకాల నూనెలు, చర్మ సౌందర్యానికి సంబంధించిన వస్తువులను విక్రయిస్తున్నానని వారు చెబుతున్నారు.

★ అతను చెప్పిన వస్తువులు కొనుగోలు చేయకపోతే వివిధ పనుల నిమిత్తం వచ్చిన సమయంలో నానా ఇబ్బందులు పెడుతున్నారని సిబ్బంది వాపోతున్నారు. అధికారి కొన్ని వస్తువులను సిబ్బందికి బలవంతంగా అంటగడుతున్నారు. దీంతో కొంతమంది సిబ్బంది కార్యాలయం వైపు అడుగులు వేయడానికి కూడా భయపడుతున్నారు. ఇప్పటికైనా మండల అధికారులు స్పందించి మండల పరిషత్తు కార్యాలయంలో జరుగుతున్న వ్యాపార లావాదేవీలను నిలిపివేసే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ★ ఉపఖజానా కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మరో అధికారి కూడా వారి కార్యాలయంలో వ్యాపారం చేస్తున్నట్లు తెలిసింది.

★ దీనిపై ఎంపీడీవో చంద్రశేఖర్‌ను న్యూస్‌టుడే వివరణ కోరగా.. మండల పరిషత్తు కార్యాలయం అధికారి కార్యాలయంలో వ్యాపారం చేస్తున్న విషయం తన దృష్టికి రాలేదని చెప్పారు. ప్రభుత్వ కార్యాలయంలో ఎలాంటి వ్యాపారం చేయకూడదని వెల్లడించారు.

కార్డుదారులకు మెరుగైన సేవలు అందించాలి



రేషన్ డీలర్లతో మాట్లాడుతున్న తహసీల్దార్ గోపాలకృష్ణ

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఎండీయూ ఆపరేటర్ల విధానం ద్వారా రేషన్ పంపిణీపై అనేక ఫిర్యాదులు వచ్చిన క్రమంలో ప్రభుత్వం ఈ విధానాన్ని తొలగించి, చౌకధరల దుకాణాల ద్వారానే పంపిణీకి నిర్ణయం తీసుకుందని, ఈ మేరకు కార్డుదారులకు కచ్చితంగా మెరుగైన సేవలు అందించాలని తహసీల్దార్ గోపాలకృష్ణ అన్నారు. ఆయన తన కార్యాలయంలో శుక్రవారం డీలర్లతో సమావేశమై మాట్లాడుతూ దుకాణాల వద్ద శుభ్రత, కార్డుదారులతో గౌరవంగా మాట్లాడడంతో సహ నిబంధనలు పక్కాగా పాటించాలని వివరించారు. రేషన్ పంపిణీ తీరుపై చర్చించారు.

ప్రభుత్వానికి కృతజ్ఞతలు: చౌకధరల దుకాణాల ద్వారా రేషన్ పంపిణీకి నిర్ణయం తీసుకున్న కూటమి ప్రభుత్వానికి, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు సంఘ అధ్యక్షుడు కోటిరెడ్డి, ఇతర ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, తిరిగి సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు దుకాణాల వద్ద పంపిణీ ఉంటుందని, సమయం మించినా ఆ సమయానికి వచ్చిన వారందరికీ రేషన్ అందిస్తామని వివరించారు.



అశ్రుతాంజలి

మా ఇంటి వెలుగు,
మా మనసుల నిలయం.... "ప్రణతి"
అమ్మా ! నువ్వు మమ్మల్ని వదిలి
ఈలోకాన్ని విడిచినా,
మా ప్రతి శ్వాసలో నువ్వే ఉన్నావు.
మా కన్నీటిలో నీ రూపమే కనిపిస్తోంది.
ఒక్కసారి అయినా తిరిగి రాలేవా
మన ఇంటికి మరోకసారి?
నీ చిరునవ్వులు చూడాలని,
నీ అడుగుల సవ్వడులు
వినాలని, ఎదురుచూస్తున్నాము.
మన ఇల్లు మళ్లీ నీతో
కళకళలాడాలని ఉంది.
కుటుంబసభ్యులు

నర్రా ప్రణతి (B.Tech)
సంగుపాలెం కోడూరు, బాపట్ల జిల్లా
(21-05-2005 10-05-2025)

అమ్మ - నాన్న : నర్రా సుదీష్ణ - శివరామకృష్ణ (అన్న : నోషిత్)
నాయనమ్మలు - తాతయ్యలు : నర్రా కస్తూరి - గోపాలరావు
అమిరినేని క్రిష్ణకుమారి - వీరయ్యచౌదరి
అమ్మమ్మ - తాతయ్య : ఉప్పల నగరాజకుమారి - కోటేశ్వరరావు
పెద్దనాన్న - పెద్దమ్మ : డా॥ నర్రా శ్రీనివాసరావు - సునీత (నర్రా సామిత్, అమని)
మేనత్తలు - మామయ్యలు : నర్రా భూలోకేశ్వరి - వెంకటేశ్వరరావు (భావన, సాయికీర్తన్)
మర్రి ప్రతిమ - కిషోర్ (వైష్ణవికార్తిక, సిందూర)
పిన్ని - బాబాయి : అమిరినేని తేజస్వి - ప్రవీణ్‌కుమార్

పెద్దకర్మ : ఈరోజు ది.24-05-2025 పిట్టలవానిపాలెం మండలం, సంగుపాలెం కోడూరులోని మా స్వగృహమునందు జరుగును.

(c) eenadu

గుంటూరు తూర్పు

రేషన్ వాహనాల రద్దు తగదు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వం రేషన్ వాహనాలను రద్దు చేయడం తగదని వాహనాల డ్రైవర్లు పేర్కొన్నారు. వాహనాలను రద్దు చేయడం వల్ల తమ కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. స్తంభాలగరువులోని వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద నుంచి కలెక్టరేట్ వరకు శుక్రవారం ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించారు. అక్కడి నుంచి ర్యాలీగా రేషన్ వాహనాల డ్రైవర్లు బయల్దేరారు. అనుమతి తీసుకోకుండా ప్రదర్శనలు చేస్తే కేసులు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరించారు. దీంతో డ్రైవర్లు అక్కడే నిరసన తెలియజేసి వెళ్లిపోయారు.

ధర వరలు



ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి... (కిలో ఒక్కింటికి రూ.ల్లో) టమాట 13, వంగ 14, బెండ 24, పచ్చిమిర్చి 25, కాకర 30, క్యారెట్ 34, క్యాబేజీ 18, బీర 20, దొండ 19, బంగాళదుంప 27, ఉల్లిపాయలు 18, గోరుచిక్కుళ్లు 32, దోస 16, పొట్ల 26, పెద్ద చిక్కుళ్లు 50, చామదుంప 34, మునగ 8, గోంగూర 8, తోటకూర 10, కొత్తిమీర 25, బీట్‌రూట్ 24, కీర 39, క్యాప్సికం 64, అల్లం 38, ఫ్రెంచి బీన్స్ 84, సొర 14, అరటి 7

- న్యూస్‌టుడే, పట్నంబజారు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

94406 38515, 80085 73097

? పూల మార్కెట్ సెంటర్లో ట్రాఫిక్ స్తంభిస్తోంది. రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నారు. **- సుధాకర్, ఆర్.అగ్రహారం**

✔ ట్రాఫిక్‌ను కట్టడి చేస్తున్నాం. ఆక్రమణల తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. **- అశోక్‌కుమార్, ట్రాఫిక్ సి.ఐ.**

? వినోభనగర్ శివార్లలో సైడు కాలువలు లేవు. ఇళ్లల్లోని వ్యర్థ పునీరు రోడ్లపైకి చేరుతోంది. **- అబ్దుల్ రజాక్**

✔ సమస్యను పరిష్కరిస్తాం. **- రత్నం, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

? దర్గా రోడ్డు ప్రాంతాల్లోని కొందరు ఇనుము వ్యాపారులు తూకాల్లో మోసాలకు పాల్పడుతున్నారు. **- అంకిత్, నగరంపాలెం**

✔ దాడులు చేసి తప్పుడు తూకాలు వేసే వారిపై చర్యలు తీసుకుంటాం. **- కొండారెడ్డి, అసిస్టెంట్ కంట్రోలర్**

స్పందనకు వందనం

❖ మణిపురం ప్రధాన రోడ్డులో రెండు రోజులుగా చెత్తకుప్పలు తీయకపోవడంతో వీధి అపరిశుభ్రంగా ఉందని స్థానికులు వెంకటరత్నం 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను పారిశుద్ధ్య సూపర్‌వైజర్ అయూబ్‌ఖాన్ దృష్టికి తీసుకెళ్లగా వాటిని తీయించి తరలించారు.

❖ గుంటూరువారితోట ఏడోలైన్‌లో సైడు కాలువల్లో పూడికలు చేరి మురుగునీటి పారుదలకు ఆటంకంగా ఉందని శ్రీనునాయక్ 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను ప్రజారోగ్య విభాగం అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పూడికలు తీయించారు.

❖ సంజీవయ్యనగర్ నాలుగో లైన్‌లో సైడు కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయి మురుగునీరు ముందుకు కదలక దోమల వ్యాప్తి అధికంగా ఉందని స్థానికుడు నాగేశ్వరరావు 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్య ప్రజారోగ్య విభాగం అధికారులకు తెలియజేయడంతో పూడికలు తీయించారు.

- న్యూస్‌టుడే, పట్నంబజారు, నగరపాలక సంస్థ

అగ్రహారం బడిపై అనుగ్రహం ఎప్పుడు?

న్యూస్‌టుడే - నగరపాలక సంస్థ

వేద వర్గాల పిల్లలు చదువుకునే పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను సమకూర్చడంలో అధికారులు విఫలమవుతున్నారు. ఏదైనా సందర్భం వచ్చినప్పుడు హామీలు గుప్పించే ప్రజాప్రతినిధులు... ప్రభుత్వ పాఠశాలల్లో దారుణ పరిస్థితులున్నా పట్టించుకోవడం లేదు. ఆర్.అగ్రహారంలోని కావటి శంకరరావు నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలే ఇందుకు ఉదాహరణ. వచ్చే నెల 12 నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్నా.. ఇప్పటికీ అక్కడ ఎలాంటి పనులూ ప్రారంభించలేదు. మిగిలింది ఇక 20 రోజుల సమయమే. నాడు - నేడు పనులు నిలిచిపోవడంతో అదనపు తరగతి గదుల నిర్మాణాలు, మరుగుదొడ్లు, తాగునీటి ప్లాంట్ల ఏర్పాటు పూర్తి కాలేదు. వేసవి సెలవుల్లో వీటిని పూర్తి చేయాల్సి ఉన్నా.. విద్యాశాఖ, సమగ్ర శిక్ష అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడలేదు. వచ్చే విద్యా సంవత్సరంలోనూ విద్యార్థులకు కష్టాలు తప్పేలా లేవు.



బిగించకుండా వదిలేసిన తాగునీటి ప్లాంటు

➡ గత విద్యా సంవత్సరం 6 నుంచి 10వ తరగతి వరకు 395 మంది, 1 నుంచి 5 తరగతి వరకు 130 మంది విద్యార్థులు చదివారు.

➡ పాఠశాల ఆవరణలోని భవన నిర్మాణానికి వినియోగించే ఇనుప చువ్వలు తీసేయించి, విద్యుత్తు తీగలు బయటకు కనిపించకుండా పైపులు ఏర్పాటు చేయాల్సి ఉంది.

➡ విద్యా వాతావరణం ఉట్టిపడేలా పచ్చని మొక్కలు నాటి పరిసరాలను శుభ్రం చేయాల్సి ఉంది. సైకిల్ పార్కింగ్ సక్రమంగా ఉండేలా మార్కింగ్ వేయాలి.



ఆర్.అగ్రహారం కావటి శంకరరావు నగరపాలకసంస్థ ఉన్నత పాఠశాల

➡ సమగ్ర శిక్ష అధికారులకు పలుమార్లు చెప్పినా.. తాగునీటి ప్లాంట్ల బిగింపు పూర్తి చేయలేదు. ఇప్పటికైనా స్పందించాల్సి ఉంది.

నూరు శాతం చెత్త సేకరించాల్సిందే



కాల్వల్లో పూడికలు పరిశీలిస్తున్న కమిషనర్ శ్రీనివాసులు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలోని ప్రధాన మురుగుకాలువల్లో పూడిక తీత పనులు వేగవంతం చేయాలని జీఎంసీ కమిషనర్ శ్రీనివాసులు ఆదేశించారు. శుక్రవారం ఆయన శాంతినగర్, రత్నపురికాలనీ, ముత్యాలరెడ్డినగర్ ప్రాంతాల్లో పర్యటించి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ప్రజారోగ్య కార్మికులు తమకు కేటాయించిన ఇళ్ల నుంచి నూరు శాతం చెత్త సేకరించాలని స్పష్టం చేశారు. ప్రతిరోజు చెత్త ఏ సమయంలో సేకరించేదీ ప్రజలకు కార్మికులు, కార్యదర్శులు అవగాహన కల్పించాలన్నారు. పర్యటనలో ఏసీపీ రెహ్మాన్, డీఈఈ రమేష్ బాబు, సర్వేయర్ లక్ష్మీనారాయణ, ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక, ప్రజారోగ్య అధికారులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ల వద్ద సౌకర్యాలు కల్పించండి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ఆహారం కోసం అన్న క్యాంటీన్ల వద్దకు వచ్చే వారికి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. శుక్రవారం ఆయన అమరావతిరోడ్డులోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించి వసతుల కల్పనపై ఆదేశాలు ఇచ్చారు.

ఆధ్యాత్మిక సేవతో ఒత్తిడి దూరం



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న తులసి ధర్మచరణ్

గోరంట్ల: దానాలన్నింటిలో అన్నదానం మిన్న అని వేదసీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్ అన్నారు. కొత్తపేటలోని అభయ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో హనుమజ్జయంతి మహోత్సవాల్లో శుక్రవారం వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్ ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితులు ఆశీర్వచనాలు అందించారు. తులసి ధర్మచరణ్ మాట్లాడుతూ దైవ కార్యక్రమాల్లో పాల్గొంటే ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చన్నారు. కార్యక్రమాల్లో పోతురాజు రామకృష్ణ, పోతురాజు శ్రీనివాసరావు, పోతురాజు చంద్రశేఖర్, డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్, తోట రంగారావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల బదిలీల సమస్యలు పరిష్కరించండి

ఎన్టీఏ విజ్ఞప్తి

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: బదిలీలకు సంబంధించి ఉపాధ్యాయులు దరఖాస్తు చేసే క్రమంలో ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ (ఎన్టీఏ) నాయకులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఎన్టీఏ నాయకులు పాఠశాల విద్య కమిషనర్ కె.విజయరామరాజును కలిసి వినతిపత్రం అందజేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు ప్రతి ఏడాదికి అదనపు పాయింట్లు కేటాయించాలని, 2017లో బదిలీల ద్వారా వచ్చిన వారికి 8 సంవత్సరాల పాయింట్లు కేటాయించకపోవడం అన్యాయమని, వారిని లాంగ్ స్టాండింగ్‌గా పరిగణించాలని, +2 ఉపాధ్యాయులకు బదిలీలు ఉండవని చెప్పి వారిని కదపడం సరికాదని, భాషా పండితులను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని, గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. కమిషనర్‌ను కలిసిన వారిలో ఎన్టీఏ రాష్ట్ర కార్యదర్శి టి.సురేష్‌కుమార్, చిత్తూరు జిల్లా నాయకుడు జయప్రకాష్‌నాయుడు ఉన్నారు.



పాఠశాల విద్య కమిషనర్ విజయరామరాజుకు వినతిపత్రం ఇస్తున్న ఎన్టీఏ నాయకులు

నేటి తరానికి ఆదర్శనీయులు మాణిక్యరావు

గుంటూరు విద్య: అధ్యాపక, ఉపాధ్యాయ ఉద్యమ నేత ఎంజే మాణిక్యరావు నేటి తరానికి ఆదర్శనీయులని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు పేర్కొన్నారు. శుక్రవారం ఎంజే మాణిక్యరావు శత జయంతి సందర్భంగా ఏసీ కాలేజీ వద్ద ఉన్న ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాణిక్యరావు కుమారుడు ఎం.విజయ్ కుమార్, ఆక్టా అధ్యక్షుడు కె.మోహన్‌రావు, పలు అధ్యాపక, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



మాణిక్యరావు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న లక్ష్మణరెడ్డి, లక్ష్మణరావు తదితరులు

పర్యావరణ పరిరక్షణపై అవగాహన అవసరం

నగరంపాలెం, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణపై ప్రజలు పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండాలని ఏడీఆర్ఎం కె.సైమన్ తెలిపారు. రైల్ వికాస్ భవన్‌లో జూన్ 6న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ముందస్తుగా శుక్రవారం వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఆర్ఎం కె.సైమన్ డివిజన్‌లోని అధికారులు, సిబ్బందితో పర్యావరణ అనుకూల అలవాట్లు, ప్రాముఖ్యత గురించి ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. పర్యావరణహిత అలవాట్లు మేలని నినాదాలు చేస్తూ డివిజన్ కార్యాలయం నుంచి ప్రదర్శన నిర్వహించారు. అన్ని శాఖల అధికారులు రైల్ వికాస్ భవన్ ప్రాంగణంలో మొక్కల పెంపకం కార్యక్రమాన్ని చేపట్టారు. గుంటూరు రైల్వేస్టేషన్‌లో పర్యావరణ అనుకూల అలవాట్లపై అవగాహన కల్పించేందుకు ప్లాట్‌ఫాంలపై ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డివిజన్ కార్యాలయ, గుంటూరు రైల్వేస్టేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ప్రదర్శన నిర్వహిస్తున్న రైల్వే అధికారులు, సిబ్బంది

వైద్య విద్యార్థులకు బాసట

నగరంపాలెం, న్యూస్‌టుడే: విదేశాల్లో వైద్య విద్య అభ్యసిస్తున్న విద్యార్థులు సమస్యలు ఎదుర్కొంటున్నారని, వారికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) బాసటగా ఉంటుందని సంఘ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జి.నంద కిశోర్, సంయుక్త కార్యదర్శి టి.సేవాకుమార్‌లు తెలిపారు. రాష్ట్రంలో దిద్దుబాటు చర్యలు చేపట్టకపోవడం వల్ల విద్యార్థులు నష్టపోతున్నారన్నారు.

సచివాలయాల్లో కొత్త బోర్డుల కళ

ఈనాడు కథనానికి స్పందన

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: నగరంలోని వార్డు సచివాలయాలకు ఎట్టకేలకు కొత్త బోర్డులు ఏర్పాటు చేశారు. గత ప్రభుత్వ హయాంలో జగన్ బొమ్మలతో ఏర్పాటు చేసిన బోర్డులను కాగితాలతో మూసేసి.. కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్నా మార్చకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వైనాన్ని ఈ నెల 22న 'ఈనాడు' వెలుగులోకి తెచ్చింది. స్పందించిన జీఎంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు నగరంలోని సచివాలయాలన్నింటికి కొత్తగా బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దీంతో సంబంధిత విభాగ అధికారులు కొత్త బోర్డులను రూపొందించారు. గత ప్రభుత్వంలో పాలకుల ఫొటోలకు తావివ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం చిహ్నం, జీఎంసీ చిహ్నంతోపాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గుంటూరు నగరపాలకసంస్థ, వార్డు సచివాలయం నంబరు మాత్రమే ముద్రించారు. వాటిని జీఎంసీ బృందం సచివాలయాల వద్ద ఏర్పాటు చేస్తున్నారు.



నెహ్రూనగర్ సచివాలయంలో కొత్త బోర్డు

రహదారా? డంపింగ్ యార్డా?



పిచుకులగుంట నుంచి శ్రీనగర్‌కు వెళ్లే మార్గంలో రహదారిపై వ్యర్థాలు కుప్పలుగా పేరుకుపోయాయి. ప్లాస్టిక్ బస్తాల్లో చెత్తను మూటలుగా తీసుకొచ్చి పడేశారు. ఇళ్లల్లోని వ్యర్థాలతోపాటు హోటళ్ల నుంచి కూడా ఇక్కడికే తీసుకొస్తున్నారు. ఇదిప్పుడు డంపింగ్‌యార్డుగా మారిపోయింది. వాహనాల రాకపోకలు, పాదచారులకు ఇబ్బందిగా మారింది. రోజుల తరబడి ఇదే పరిస్థితి. అయినా జీఎంసీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో స్థానికులు ఆవేదన చెందుతున్నారు. **- న్యూస్‌టుడే, నెహ్రూనగర్**

రోడ్లపై ఆవులు.. తప్పని పాట్లు

బస్టాండు పరిసర ప్రాంతాల్లో రహదారులపై ఆవులు గుంపులుగా తిరుగుతున్నాయి. బస్టాండు నుంచి సింగ్ ఆసుపత్రివైపునకు వచ్చే దారిలో నిత్యం ఇదే పరిస్థితి. ఇటు ఆసుపత్రివైపు వచ్చే రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాదు.. గంటలకొద్దీ ట్రాఫిక్ నిలిచిపోతోంది. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, పట్నంబజారు**



శిథిల స్థితిలో యోగా భవంతి

బీఆర్ స్టేడియంలోని యోగా సెంటర్ భవంతి శిథిల స్థితికి చేరింది. దాదాపుగా ఏడాది నుంచి భవనం గోడళ్లు పగుళ్లొచ్చాయి. వర్షపునీరు నిల్వ ఉండి గోడల్లోంచి కారుతున్నా అధికారులు పట్టించుకోలేదు. ఇక్కడ నిత్యం దాదాపు వందమందికిపైగానే యోగాసనాలు వేస్తుంటారు. ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని వారంతా భయాందోళన చెందుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి భవంతికి మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉంది. **- న్యూస్‌టుడే, పట్నంబజారు**



తీగ తగిలితే....



జమియానగర్ 2వ వీధి రైల్వేగేటు సమీపంలో విద్యుత్తు తీగలు కిందకు వేలాడుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఇటీవల కురిసిన వర్షానికి, ఈదురుగాలుల తీవ్రతకు అవి ఇంటికి సమీపంలోకి రావడంతోపాటు డాబా పైకి వెళ్లేవారికి తగులుతున్నాయని ఆందోళన చెందుతున్నారు. ఈదురుగాలులకు అవి తగిలి నిప్పురవ్వలు వస్తున్నాయని చెబుతున్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, గుంటూరు నేరవార్తలు

వాయుపుత్రునికి లక్ష మల్లెల పూజ



స్వామివార్లకు పూజలు చేస్తున్న ఆలయ అర్చకులు



స్వామిని దర్శించుకున్న జనసేన రాష్ట్ర కార్యదర్శి మార్కండేయబాబు, కూటమి నాయకులు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: బుచ్చయ్యతోట 5వ వీధిలోని ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో హనుమజ్జయంతి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం అర్చకులు పవన్‌కుమార్‌శర్మ బృందం స్వామివారికి లక్ష మల్లెల పూజ వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే నసీర్, ఏపీ పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ డేగల ప్రభాకర్, డీసీఎంఎస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబునాయుడు, జనసేన రాష్ట్ర కార్యదర్శి మార్కండేయబాబు పూజలు చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆలయ ధర్మకర్త నారిశెట్టి నాగరాజు, హనుమత్ సమితి సభ్యులు కోట రామదాసు, కల్లగంటి త్రిపురకుమార్, పులిగడ్డ నాగేశ్వరావు పాల్గొన్నారు.

వైభవంగా వేడుకలు

పట్నంబజారు, న్యూస్‌టుడే: సంగడిగుంట మంత్రివారివీధిలోని శ్రీ దాసాంజనేయస్వామి దేవస్థానంలో శుక్రవారం 60వ హనుమత్ జయంతి మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఉదయం వేదపండితులు స్వామివార్లకు ప్రత్యేక పూలతో అభిషేకాలు, పూజలు చేశారు. శ్రీ రాజ్యలక్ష్మీ సమేత నరసింహస్వామి శాంతి కల్యాణ వేడుకల్లో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వేడుకల్లో ఆలయ అధ్యక్షుడు పరుచూరు కృష్ణ కిషోర్, ఉపాధ్యక్షులు నేరెళ్ల రాధారావు, ఇమ్మడి భాస్కరరావు, కార్యదర్శి కొలిశెట్టి కాశీ విశ్వనాథం, కోశాధికారి పబ్బిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన హనుమజ్జయంతి ఉత్సవాలు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: కొత్తపేట నాజ్‌కూడలిలోని దేవాదాయశాఖకు చెందిన ఆంజనేయస్వామి ఆలయంలో గత ఆరు రోజులుగా నిర్వహిస్తున్న హనుమజ్జయంతి ఉత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. ఉదయం 11 గంటలకు అర్చకులు నరసింహాచార్యులు పర్యవేక్షణలో పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ ఈవో, సహాయ కమిషనర్ సుభద్ర ఏర్పాట్లు పర్యవేక్షించారు. హనుమాన్ దీక్షా సమాజం అధ్యక్షుడు వెంకట సుబ్బారావు, సభ్యులు నాగేశ్వరరావు, ప్రసాద్, రమేష్, వెంకట రమణ, మారుతి, సుబ్రమణ్యం, బాపిరాజు పాల్గొన్నారు.



అన్నదానం ప్రారంభిస్తున్న ఏపీ పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ డేగల ప్రభాకర్, కూటమి నాయకులు

కళారూపాల్లో శిక్షణ ప్రారంభం

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి పాటలు, కళారూపాల శిక్షణ శిబిరాన్ని శుక్రవారం కొత్తపేటలోని మల్లయ్యలింగంభవన్‌లో సీపీఐ రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యుడు జంగాల అజయ్‌కుమార్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కళారూపాలు, అభ్యుదయ గేయాలతో ప్రజలను చైతన్యపరిచేందుకు ప్రజానాట్యమండలి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ప్రజానాట్యమండలి జాతీయ కార్యదర్శి గని మాట్లాడుతూ ఈ నెల 26 వరకు శిక్షణ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పెంచలయ్య, నాయకులు రామకృష్ణ, రామారావు, పిచ్చయ్య, కృష్ణ, నసీర్, నాగరాజు, శివయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు అజయ్‌కుమార్.

వృద్ధుడి మృతిపై కేసు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: గుంటూరు సర్వజనాసుపత్రిలో వృద్ధుడు మృతి చెందిన ఘటనపై శుక్రవారం కొత్తపేట పోలీసులు కేసు నమోదు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలియని 50 ఏళ్ల వృద్ధుడు శుక్రవారం జీజీహెచ్ ఆవరణలో అపస్మారక స్థితిలో పడి ఉండగా సిబ్బంది వైద్యుల వద్దకు తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే అతను మృతి చెందినట్లు నిర్ధారించారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని సీఐ వీరయ్య తెలిపారు. మృతుడి వివరాలు తెలిసినవారు కొత్తపేట పోలీసులను సంప్రదించాలన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన మణిమేల లక్ష్మీ ప్రసన్నకుమార్, S/o. నాగేశ్వరరావు, గుంటూరు గారి యినస్ట్రక్షన్ పొంది యావన్మందికి తెలియజేయునది.

నా క్లయింటు గుంటూరు జిల్లా, కొరిటెపాడు గ్రామ D.No. 306/B1 లో వున్న 238.8/9 చ॥గ॥లలో వున్న ఏసిసి రేకుల యిల్లు స్థలమును విక్రయ ఎగ్రిమెంటు ద్వారా గ్రంధి జాలయ్య గారి కుమారుడు గ్రంధి వెంకట శ్రీనివాస్ దగ్గర ది. 10-1-2022 న కొనుగోలు చేసియున్నాను. సదరు స్థలము నా క్లయింటు స్వాధీనంలోనే వున్నది. సదరు స్థలమును గ్రంధి వెంకట శ్రీనివాస్‌రావు Regd. చేయని కారణమున గుంటూరు 4వ అదనపు సబ్ కోర్టులో O.S. 97/25 గా సివిల్ దావా వేసియున్నారు. దానిలో IA 1/25 యింజక్షన్ ఆర్డరు కూడా యిచ్చియున్నారు. కాని సదరు స్థలముపై కొంతమంది దౌర్జన్యంగా రావుటకు ఖాళీ చేసేవిధంగా ప్రయత్నిస్తున్నారు. అట్లు చేసిన వారిపై మా క్లయింటు తగు క్రిమినల్ మరియు సివిల్ చర్యలు తీసుకొనెదరని యావన్మందికి తెలియజేయుటమైనది.

గుంటూరు
Dt: 22-5-25

Y.S. Suryanarayana
Naredla Hanumantharao
Advocates, Guntur
Cell: 96666 46998

బహిరంగ ప్రకటన

నాక్లయింట్లు అయిన పాతగుంటూరు కాపురస్తులైన షేక్ షాజహాన్ గారి కుమారుడు హుస్సేన్ బాష మరియు బట్టా (బత్తా) సాంబయ్యగారి కుమారుడైన శివరామకృష్ణ శ్రీను ప్రసాద్ గార్ల సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, షెడ్యూలు ఆస్తి నాక్లయింట్లు ఆథరైజ్డ్ ఆఫీసర్ కెనరా బ్యాంక్ వారి ద్వారా వేయబడిన ఇ-వేలం ద్వారా కొనుగోలుచేసి దరిమిలా రిజిష్టర్ సేల్ సర్టిఫికేట్ నెం.3743/2025 ది.07-04-2025గా నల్లపాడు రిజిస్ట్రారు ఆఫీసునందు రిజిష్టరు కాబడిన దాఖలాగా నాక్లయింట్లకు సర్వహక్కులతో సంక్రమించిన ఆస్తి అయినదనియు సదరు ఆస్తిని ఇతరులకు విక్రయించుటకు లేదా బ్యాంకుల నందు తనఖా పెట్టుటకు నిశ్చయించుకొనినారు. కావున షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవరికైననూ ఎట్టి అభ్యంతరము లైననూ ఉన్నయెడల దిగువ తెలిపిన అడ్రస్ నందు ఈ ప్రకటన తేది నుండి 10 రోజుల లోగా వ్రాత పూర్వకమైన ఆధారాలతో సంప్రదించగలరు.గడువులోగా ఎట్టి అభ్యంతరములు రాని యెడల నాక్లయింట్లు సదరు ఆస్తిని నిష్పేచి ఆస్తిగా భావించి తదుపరిచర్యలు చేపట్టెదరు.గడువు దాటిన పిమ్మట వచ్చు ఎట్టి అభ్యంతరములైననూ నాక్లయింట్లను బంధింపజాలవని తెలియపరచటమైనది.

షెడ్యూలు:గుంటూరు డి॥, నల్లపాడు సబ్.డి॥, లాల్‌పురం గ్రామ పంచాయితీ, హామ్లెట్ ఆఫ్ అంకిరెడ్డిపాలెం, గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్ ఏరియాలో చేరిన అంకిరెడ్డిపాలెం గ్రామ డీ.నెం. 416/సి చ.గ.1717.23లు భూమికి హద్దులు. **తూర్పు:**సర్కారు డొంక, అ.110.8లు, **దక్షిణం:** గొల్లపూడి వీరయ్య వగైరాల ఆస్తి, అ.135.9, **పడమర:**గొల్లపూడి వీరయ్య వగైరాల ఆస్తి, అ. 105.6లు, **ఉత్తరం:** పర్వతరెడ్డి ఆంజనేయరావు ఆస్తి, అ.162.3లు.

GOVINDU SUDHA MADHURI, Advocate,
Flat No:201, Hanuman Heights,
Anjaneyapet 3rd lane, Amaravathi Road,
Guntur,Cell:9440260307

కదలని వ్యర్థాలు.. జనానికి ఇక్కట్లు



లాలాపేటలోని వ్యాపార సముదాయల ఎదుట గుట్టలుగా పేరుకుపోయిన వ్యర్థాలు

పట్నంబజారు, న్యూస్‌టుడే: లాలాపేట ప్రధాన రహదారిలో వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. మిగిలిపోయిన పండ్ల వ్యర్థాలను తెల్లవారుజామున పండ్ల వ్యాపారులు ఈ ప్రాంతంలో గుట్టలుగా పోస్తున్నారు. పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు వాటిని తొలగించకపోవడంతో గుట్టలుగా పేరుకుపోతున్నాయి. ఫలితంగా వస్తున్న దుర్వాసనకు జనం ఇబ్బంది పడుతున్నారు. వ్యాపార సముదాయాలకు కేంద్రబిందువైన ఈ ప్రాంతంలో రద్దీ ఎక్కువ. ముక్కు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి. ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించడం లేదు. పారిశుద్ధ్య అధికారులూ పట్టించుకోవడం లేదు. వర్షాలకు ఆ వ్యర్థాలన్నీ కుళ్లిపోతున్నాయి.

గుంటూరు మరువలేని కవి ధనేకుల

గుంటూ సాంస్కృతికం: కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ లాంటి గొప్ప కవులతో సాన్నిహిత్యం కలిగి లలిత సుందర కవిత్వం రాసి గుంటూరు కవిగా పేరొందిన ధనేకుల వెంకటేశ్వరరావును సాహితీలోకం ఏనాటికీ మరువదని మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ అన్నారు. బృందావన్ గార్డెన్స్ అన్నమయ్య కళావేదికపై ధనేకుల వెంకటేశ్వరరావు సంస్మరణ సభ శుక్రవారం రాత్రి జరిగింది. సభకు ఆలోకం పెద్దబ్బయ్య అధ్యక్షత వహించారు. తొలుత ధనేకుల చిత్రపటానికి ఆయన భార్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ వ్యవస్థాపకుడు బొల్లేపల్లి సత్యనారాయణ, తుర్లపాటి రాధాకృష్ణమూర్తి, నాయుడు గోపి, సుఖవాసి మల్లికార్జునరాయశాస్త్రి, నూతలపాటి తిరుపతయ్య, పెద్ది సాంబశివరావు, డాక్టర్ రావెల సాంబశివరావు, డాక్టర్ బీరం సుందరరావు, డాక్టర్ నరాలశెట్టి రవికుమార్, డాక్టర్ సతీష్, డాక్టర్ రావి రంగారావు, డాక్టర్ పాపినేని శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డొక్కా మాణిక్యవరప్రసాద్

బురదతో బేజారు



రహదారి మొత్తం బురదగా ఉండటంతో ఇబ్బందిపడుతున్న పాదచారులు, వాహనచోదకులు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: రవీంద్రనాథ్‌చౌక్ నుంచి రజక కాలనీకి వెళ్లే మార్గంలో రహదారి బురదమయంగా తయారైంది. ఇది లోతట్టుగా ఉండటంతో రెండు రోజుల కిందట కురిసిన వర్షానికి ఈ ప్రాంతం చెరువును తలపించింది. మురుగునీరు పోయే దారి లేక రెండు రోజులుగా నానా ఇబ్బంది పడ్డామని స్థానికులు ఆవేదన చెందారు. క్రమేణా మురుగునీరు తొలగిపోయినా బురద మాత్రం పేరుకుపోయింది. ఫలితంగా వాహనాలు అదుపు తప్పుతున్నాయని, రాత్రిపూట ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

క్రైస్తవుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి



సభలో సంఘీభావం తెలుపుతున్న గోళ్లమూడి రాజసుందరబాబు, వివిధ సంఘాల నాయకులు

బ్రాడీపేట, న్యూస్‌టుడే: క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని ఆల్ ఇండియా క్రిస్టియన్ యూత్ అసోసియేషన్(ఐక్య) వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ గోళ్లమూడి రాజసుందరబాబు తెలిపారు. లాడ్జికూడలిలోని ఎల్ఈఎం పాఠశాల ప్రాంగణంలో పాస్టర్ ప్రవీణ్ పగడాల సంస్మరణ సభ శుక్రవారం జరిగింది. రాజసుందరబాబు మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ మరణంపై ఉన్నత స్థాయి విచారణ కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి పలు వినతులు ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నగరాల్లో క్రైస్తవ సమాధులకు భూ సమస్య ఎక్కువగా ఉందని, దీనిపై ప్రభుత్వం స్పందించాలన్నారు. దైవ సేవకులకు పాస్టర్ ప్రవీణ్ ఆదర్శప్రాయుడన్నారు. ముందుగా ప్రార్థనా కార్యక్రమాన్ని ఉమ్మడి గుంటూరు జిల్లా పాస్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు ఆరుమళ్ల మార్కు నిర్వహించారు. ఉమ్మడి జిల్లా నుంచి ఆర్‌సీఎం, ఏఈఎల్‌సీ, బాప్టిస్ట్, సీఎస్ఐ, యూపీఫ్, ఈపీఎఫ్, జీపీఎఫ్ తదితర సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.

(c) eenadu

గుంటూరు పశ్చిమ

ఉపాధ్యాయుల బదిలీల సమస్యలు పరిష్కరించండి

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: బదిలీలకు సంబంధించి ఉపాధ్యాయులు దరఖాస్తు చేసే క్రమంలో ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ (ఎన్టీఏ) నాయకులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఎన్టీఏ నాయకులు పాఠశాల విద్య కమిషనర్ వి.విజయరామరాజును కలిసి వినతి పత్రం అందజేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు ప్రతి ఏడాదికి అదనపు పాయింట్లు కేటాయించాలని, 2017లో బదిలీల ద్వారా వచ్చిన వారికి 8 సంవత్సరాల పాయింట్లు కేటాయించకపోవడం అన్యాయమని, వారిని లాంగ్ స్టాండింగ్‌గా పరిగణించాలని, +2 ఉపాధ్యాయులకు బదిలీలు ఉండవని చెప్పి వారిని కదపడం సరికాదని, భాషా పండితుల కోసమూ చేరా చర్యలు తీసుకోవాలని, గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. కమిషనర్‌ను కలిసిన వారిలో ఎన్టీఏ రాష్ట్ర కార్యదర్శి టి.సురేష్‌కుమార్, చిత్తూరు జిల్లా కార్యదర్శి జయప్రకాష్ నాయుడు ఉన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
97042 53525, 80085 74897

కాలువలో పూడికతీత: నగరంపాలెం జెండా చెట్టు వీధిలోని కాలువల్లో మురుగు పేరుకుపోయి పారుదలకు ఆటంకం ఏర్పడింది. సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన సిబ్బందిని పంపి పూడిక తీయించారు.

చెత్తకుప్పల తొలగింపు: నల్లచెరువు ప్రధాన వీధుల్లో చెత్త కుప్పలు పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ అంగడి బాబు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన సిబ్బందిని పంపి చెత్త కుప్పలు తొలగించారు. - న్యూస్‌టుడే, నగరంపాలెం

స్పందనకు వందనం

పారిశుద్ధ్యం క్షీణించకుండా చర్యలు తీసుకోండి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ప్రజల నుంచి వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎమ్మెల్యే గల్లా మాధవి సూచించారు. నగరంలోని క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఆమె ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కాల్వల్లో పూడిక సక్రమంగా తీయించకపోవడంతో చిన్నపాటి వర్షం పడినా డ్రైనేజీ పొంగి పొర్లి రోడ్ల పైకి కలుషిత నీరు చేరుతోందని, కాలువల్లో మురుగునీరు నిలిచి దోమలు వృద్ధి చెందుతున్నాయన్నారు. పారిశుద్ధ్యం క్షీణించకుండా చర్యలు తీసుకోవాలని పలు ప్రాంతాల ప్రజలు ఆమెకు విన్నవించారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే మాధవి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు. సమస్యలు మీ దృష్టికి రాగానే పరిష్కరించేలా చొరవ చూపాలన్నారు. కొవిడ్ కేసులు రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో నమోదవుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు.


ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే మాధవి

సాధన చేస్తే.. యోగానందమే...

శ్రీసరస్వతి ధ్యాన కేంద్రంలో ఏళ్లుగా ఉచిత శిక్షణ

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే

యోగాసనాలతో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం కలుగుతుంది. ఆలోచనలను నియంత్రించి మనసును ఏకాగ్రత వైపు నడిపించే సాధనమే యోగా. కరోనా నేర్పిన పాఠంతో ప్రతిఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి సారించారు. కొందరు నిరంతరం వ్యాయామాలు చేస్తుండగా.. ఇంకొందరు యోగాపై దృష్టి సారించారు. నగరంలోని చుట్టుగుంట పోలేరమ్మ తల్లి దేవస్థాన మండపంలో శ్రీసరస్వతి ధ్యాన యోగా కేంద్రం నిర్వాహకులు ఉచిత యోగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. వీటికి మంచి స్పందన లభిస్తుంది.

పిల్లల నుంచి వృద్ధుల వరకు..

శ్రీసరస్వతి ధ్యాన యోగా కేంద్రం ఆధ్వర్యంలో 2018లో ఉచిత యోగా శిక్షణ ప్రారంభించారు. గురువు శివశంకరరావు ఆధ్వర్యంలో ఏడేళ్లలో ఇప్పటి వరకు 700 మందికి పైగా శిక్షణ ఇవ్వడం విశేషం. ప్రస్తుతం ఉదయం 50 మంది వస్తున్నారు. ఈ కేంద్రంలో పిల్లలు, వృద్ధులకు యోగాసనాలు నేర్పిస్తున్నారు. వారి ఆరోగ్య పరిస్థితిని బట్టి అనువుగా ఉండే ఆసనాలు నేర్పుతున్నారు.


దేవస్థాన మండపంలో యోగా కేంద్రంలో సాధన

71 ఏళ్ల వయస్సులోనూ.



పౌరసరఫరాల శాఖలో పని చేసి ఉద్యోగ విరమణ చేశా. 2017లో బైపాస్ సర్జరీ చేశారు. మధుమేహం, రక్తపోటుతో ఇబ్బంది పడేవాడిని. మెట్లు ఎక్కలేకపోయేవాడిని. అన్ని రకాల వైద్యం చేయించినా ఫలితం లేదు. తొమ్మిది నెలల నుంచి యోగా సాధన చేస్తున్నా. ఇప్పుడు 71 ఏళ్ల వయసు. మెట్లు ఎక్కగలుగుతున్నా. మధుమేహం, రక్తపోటు నియంత్రణలోకి వచ్చాయి. యోగా జీవితంలో ఒక భాగమైపోయింది.
- వి.సీహెచ్.సత్యనారాయణ, శ్రీనివాసరావుతోట

రోజంతా ఉల్లాసంగా.. ఉత్సాహంగా..



పిల్లలు పుట్టిన తర్వాత నాకు ఊబకాయం, మధుమేహం వచ్చింది. కొవిడ్ సమయంలో కీళ్ల నొప్పులతో బాగా ఇబ్బంది పడ్డాను. ఓ డాక్టర్ సలహాతో యోగాలో చేరా. ఇప్పుడు ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేవు. రోజంతా ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా.. గడుపుతున్నా. గురువు శివశంకరరావు దగ్గర నేర్చుకున్న విద్యను ఇప్పుడు అందరికీ నేర్పిస్తున్నా.
- ఆర్.సుధారాణి, ఏటీ అగ్రహారం

అందరూ ఆరోగ్యంగా ఉండాలనే..:

యోగా నిత్యం అభ్యసిస్తే ఆరోగ్యానికి ఎంతో మేలు. నేను నేర్చుకుని ఉన్నప్పుడు మధుమేహం, సయాటికాతో బాధపడ్డాను. మిత్రుల సూచనలతో యోగా నేర్చుకున్నా. ఇప్పటికి ఎలాంటి వ్యాధి దరిచేరలేదు. సరస్వతి ధ్యాన యోగా కేంద్రాన్ని అభివృద్ధి చేశా. అందరూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ఉచితంగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నా. ప్రాణాయామం, ధ్యానం చేయడం ద్వారా దీర్ఘకాలిక రోగాలను సైతం తగ్గించే వీలుంటుంది. శని, ఆదివారాల్లో ఏరోబిక్స్, లాఫింగ్ థెరపీ కూడా నేర్పిస్తున్నాం. అందరూ యోగాసనాలపై దృష్టి సారించాలి. - జి.శివశంకరరావు, యోగా గురువు, విశ్రాంత ఎస్‌ఐ, ఇంటెలిజెన్స్



కృష్ణనగర్ రైతుబజార్‌లో నిన్నటి ధరలు(కిలో రూ.ల్లో): టమాట 15, వంగ 20, బెండ 16, పచ్చిమిర్చి 24, కాకర 44, బీర 44, క్యాబేజీ 18, క్యారెట్ 36, దొండ 19, బంగాళదుంప 27, ఉల్లిపాయలు 18, గోరుచిక్కుడు 34, దోస 16, సొర 17, పొట్లకాయ 24, అరటికాయ 7, చామదుంప 36, బీట్‌రూట్ 29, కీరదోసకాయ 39, బీన్స్ 84, క్యాప్సికం 60, కొత్తిమీర 25, ఆకుకూరలు 15, నిమ్మకాయలు 40, అల్లం 50, వెల్లుల్లి 104. - న్యూస్‌టుడే, పట్టాభిపురం

ధర వరలు

వైభవంగా గ్రామోత్సవం


అలంకృత హనుమంతుడు

మారుతీనగర్, న్యూస్‌టుడే: గుజ్జనగుండ్లలోని శ్రీఆంజనేయస్వామి దేవస్థానంలో జరుగుతున్న శ్రీసువర్చల సమేత ప్రసన్నాంజనేయస్వామి వార్షిక హనుమజ్జయంతి ఉత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. హనుమ దీక్షాధారులకు భిక్ష, గ్రామోత్సవం, హోమాలు, పూర్ణాహుతి, దీక్షా విరమణ, ద్వాదశ ప్రదక్షిణ, ఆరాధన, అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. ప్రసన్నాంజనేయ కోలాట బృందం చేసిన నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది.

అన్న క్యాంటీన్ల వద్ద సౌకర్యాలు కల్పించండి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ఆహారం కోసం అన్న క్యాంటీన్ల వద్దకు వచ్చే వారికి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. శుక్రవారం ఆయన అమరావతిరోడ్డులోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించి వసతుల కల్పనపై ఆదేశాలు ఇచ్చారు.

శిథిలావస్థలో శక్తి సదన్

అన్యాయానికి గురైన వారిని ఆదరించి ఆశ్రయం కల్పిస్తున్న శక్తిసదన్ భవనం శిథిలావస్థకు చేరింది. భవనం పెచ్చులు ఊడిపడుతూ, లోపల స్లాబు పెచ్చులూడి ప్రమాదకరంగా మారింది. పదుల సంఖ్యలో మహిళలు ఇక్కడ ఆశ్రయం పొందుతున్నారు. వారు ఆశ్రయం పొందుతున్న భవనం శిథిల స్థితికి చేరడంతో అందరూ భయంభయంగా గడుపుతున్నారు. శక్తి సదన్ మరమ్మతులకు అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.
- న్యూస్‌టుడే, కలెక్టరేట్ (గుంటూరు)


భవనం కిటికీల దుస్థితి


కారిడార్‌లో పెచ్చులూడుతూ..

రేషన్ దరఖాస్తులు సక్రమంగా పరిశీలించాలి

గోరంట్ల (గుంటూరు), న్యూస్‌టుడే: రేషన్ కార్డుకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం సక్రమంగా పరిష్కరించాలని జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ ఎ.భార్గవ్ తేజ సచివాలయ ఉద్యోగులను ఆదేశించారు. గోరంట్లలోని 183వ సచివాలయంలో రేషన్ కార్డు దరఖాస్తు ప్రక్రియను ఇన్‌ఛార్జి కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. కొత్త కార్డులు, మార్పులు, చేర్పులు, తొలగింపులు తదితర సేవలకు వచ్చిన దరఖాస్తులను వివిధ కార్డు మాడ్యూళ్లలో నమోదు చేసే విధానాన్ని పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన ప్రజలతో మాట్లాడి వివరాలడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసిన తర్వాత సంబంధిత కుటుంబ సభ్యుల ఈకేవైసీ చేయించాలని. తర్వాత క్షేత్ర స్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి పౌరసరఫరాల శాఖ అధికారి చంద్రముని, గుంటూరు తూర్పు మండల తహసీల్దార్ సుభాని, పౌరసరఫరాల డీటీ భాస్కర్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.


రేషన్ కార్డు దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన ప్రజలతో మాట్లాడుతున్న భార్గవ్ తేజ

వైద్య విద్యార్థులకు ఐఎంఏ బాసట

నగరంపాలెం, న్యూస్‌టుడే: విదేశాల్లో వైద్య విద్య అభ్యసిస్తున్న విద్యార్థులు సమస్యలు ఎదుర్కొంటున్నారని, వారికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) బాసటగా ఉంటుందని సంఘ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జి.నందకిశోర్, సంయుక్త కార్యదర్శి టి.సేవాకుమార్‌లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ వైద్య కమిషన్ మార్గదర్శకాలను కొన్ని రాష్ట్రాలు మరిచిపోయి చేపట్టిన వైద్య మండలి నమోదు ప్రక్రియలను విజయవంతంగా పూర్తి చేశాయన్నారు. రాష్ట్రంలో మాత్రం ఇప్పటికీ దిద్దుబాటు చర్యలు చేపట్టకపోవడం వల్ల విద్యార్థులు నష్టపోతున్నారన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, కార్యదర్శి, వైద్య విద్య సంచాలకులు చొరవ తీసుకొని వైద్య విద్యార్థులకు మరింత నష్టం జరగక ముందే తగిన దిశానిర్దేశం చేయాలని ఐఎంఏ అభ్యర్థిస్తుందన్నారు.

ఎండిన చెట్ల కొమ్మలు, వ్యర్థాల తొలగింపు

ఈనాడు కథనానికి స్పందన



నగరపాలక సంస్థ అధికారులు ఎట్టకేలకు స్పందించి రోడ్డు వెంబడి పడిన చెట్ల కొమ్మలు, చెత్త, చెదారాలు తొలగించారు. చంద్రమౌళీనగర్‌లోని అడ్డరోడ్లలో చెట్ల కొమ్మలు కుళ్లిపోయి, వ్యర్థాలు పేరుకుపోయి పారిశుద్ధ్యం క్షీణిస్తున్న వైనంపై 'ఈనాడు'లో 'రోగాల బారిన పడే వరకూ పట్టించుకోరా!'.. అన్న శీర్షికన శుక్రవారం కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన శానిటేషన్ అధికారులు అడ్డరోడ్లలో వర్షాలకు కుళ్లిపోయిన చెట్ల కొమ్మలు, చెత్త పాయింట్ల వద్ద వ్యర్థాలు, చెత్తను తొలగించేలా చర్యలు తీసుకున్నారు. వారం, పది రోజులుగా తిష్ఠ వేసిన సమస్య పరిష్కారం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. రోజూ వ్యర్థాలు తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు. - పట్టాభిపురం, న్యూస్‌టుడే

శివారు.. సమస్యలు తీర్చేదెవరు?

గుంటూరు పశ్చిమ, న్యూస్‌టుడే

నగరంలోని శివారు ప్రాంతాలు ప్రగతికి దూరంగా ఉన్నాయి. పశ్చిమ నియోజకవర్గంలోని లక్ష్మీనగర్, కావేరి నగర్, జోసఫ్ నగర్, యేసుభక్త నగర్ ప్రాంతాల ప్రజలు సమస్యలతో సతమతం అవుతున్నారు. ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు పెరిగిపోవడంతో పరిసర ప్రాంతాల ప్రజలకు ఇక్కట్లు తప్పడంలేదు. రోడ్లు నిర్మించినా అప్రోచ్‌లు లేకపోవడంతో చినుకు పడితే సర్రుమంటూ జారిపడిపోతున్నారు. కాలువలు లేకపోవడంతో ఎక్కడికక్కడ మురుగు నిలిచి ముక్కుపుటాలు అదిరిపోతున్నాయి. నగరంలో నివసిస్తున్నామన్న పేరేగానీ గ్రామీణ ప్రాంత రోడ్లకంటే అధ్వానంగా మారాయి. చినుకు పడితే చాలు గుంతల్లో నీళ్లు నిలిచి దారుణంగా మారుతున్నాయి. ఈ రోడ్లపై వెళ్లేందుకు వాహనదారులు నానా పాట్లు పడుతున్నారు.


సైడ్ కాలువ లేక ఇబ్బందులు..

బిందె నిండదు.. రోడ్లు బాగాలేవు

☛ కావేరీనగర్ రెండో లైనులో రోడ్లు సగం నిర్మించి వదిలేయడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ☛ కావేరీ నగర్, జోసఫ్ నగర్, మహాత్మాగాంధీ నగర్ ప్రాంతాల్లో నీటి కుళాయి తిప్పి బిందె నిండే లోగా ధార ఆగిపోతోంది. దీంతో తాగునీరు సరిపడా రాక కాలనీలవాసులు అల్లాడుతున్నారు. ☛ కాలువలో వ్యర్థాలు పేరుకుపోయి మురుగు ముందుకు వెళ్లే పరిస్థితి లేదు. ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు పెరగడంతో పాటు చెత్త, చెదారం పేరుకుపోవడంతో దోమలు పెరిగిపోతున్నాయి. దీంతో రోగాల బారిన పడుతున్నామని ఆయా ప్రాంతాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ☛ శివారు ప్రాంతాలపై ఎందుకంత చిన్నచూపని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ సమస్యలపై అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా కనీసం పట్టించుకున్న నాథుడు లేడని వాపోతున్నారు. అధికారులు దృష్టి సారించి కాలువల్లో పూడికలు తొలగించి, ఖాళీ స్థలాలు శుభ్రం చేయించాలని, తాగునీరందించడంతో పాటు రోడ్లు మెరుగుపర్చాలని ప్రజలు కోరుతున్నారు.


ఖాళీ స్థలాలు ఇలా..

సాహితీలోకం మరువలేని కవి ధనేకుల

గుంటూ సాంస్కృతికం, న్యూస్‌టుడే: కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ లాంటి గొప్ప కవులతో సాన్నిహిత్యం కలిగి లలిత సుందర కవిత్వం రాసి గుంటూరు కవిగా పేరొందిన ధనేకుల వెంకటేశ్వరరావును సాహితీలోకం ఏనాటికీ మరువదని మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ అన్నారు. బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలోని అన్నమయ్య కళావేదికపై ధనేకుల వెంకటేశ్వరరావు సంస్మరణ సభ శుక్రవారం రాత్రి జరిగింది. సభకు ఆలోకం పెద్దబ్బయ్య అధ్యక్షత వహించారు. తొలుత ధనేకుల చిత్రపటానికి ఆయన భార్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ పద్యాన్ని పండిత పామరులందరూ ఆస్వాదించేలా పద్యకవిత్వం రాయడంలో ధనేకుల మేటి అన్నారు. సభలో భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ వ్యవస్థాపకుడు బొల్లేపల్లి సత్యనారాయణ, తుర్లపాటి రాధాకృష్ణమూర్తి, నాయుడు గోపి, సుఖవాసి మల్లికార్జునరాయశాస్త్రి, నూతలపాటి తిరుపతయ్య, పెద్ది సాంబశివరావు, డాక్టర్ రావెల సాంబశివరావు, డాక్టర్ బీరం సుందరరావు, డాక్టర్ నరాలశెట్టి రవికుమార్, డాక్టర్ సతీష్, డాక్టర్ రావి రంగారావు, డాక్టర్ పాపినేని శివశంకర్ తదితరులు ధనేకుల కవిత్వ విశేషాలు వివరించారు. కారుమంచి లీలాశంకర్, పీఎస్ మూర్తి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.


మాట్లాడుతున్న డొక్కా మాణిక్యవరప్రసాద్

పర్యావరణ పరిరక్షణపై అవగాహన అవసరం

నగరంపాలెం, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణపై ప్రజలు పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండాలని ఏడీఆర్ఎం కె.సైమన్ తెలిపారు. రైల్ వికాస్ భవన్‌లో జూన్ 6న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ముందస్తుగా శుక్రవారం వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఆర్ఎం కె.సైమన్ డివిజన్‌లోని అధికారులు, సిబ్బందితో పర్యావరణ అనుకూల అలవాట్లు, ప్రాముఖ్యత గురించి ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. పర్యావరణహిత అలవాట్లు మేలని నినాదాలు చేస్తూ డివిజన్ కార్యాలయం నుంచి ప్రదర్శన నిర్వహించారు. అన్ని శాఖల అధికారులు రైల్ వికాస్ భవన్ ప్రాంగణంలో మొక్కల పెంపకం కార్యక్రమాన్ని చేపట్టారు. గుంటూరు రైల్వేస్టేషన్‌లో పర్యావరణ అనుకూల అలవాట్లపై అవగాహన కల్పించేందుకు ప్లాట్‌ఫాంలపై ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డివిజన్ కార్యాలయ, గుంటూరు రైల్వేస్టేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


ప్రదర్శన నిర్వహిస్తున్న రైల్వే అధికారులు, సిబ్బంది

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన మణిమేల లక్ష్మీ ప్రసన్నకుమార్, S/o. నాగేశ్వరరావు, గుంటూరు గారి యినస్ట్రక్షన్ పొంది యావన్మందికి తెలియజేయునది. నా క్లయింటు గుంటూరు జిల్లా, కొరిటెపాడు గ్రామ D.No. 306/B1 లో వున్న 238.8/9 చ॥గ॥లలో వున్న ఏసిసి రేకుల యిల్లు స్థలమును విక్రయ ఎగ్రిమెంటు ద్వారా గ్రంధి జాలయ్య గారి కుమారుడు గ్రంధి వెంకట శ్రీనివాస్ దగ్గర ది. 10-1-2022 న కొనుగోలు చేసియున్నాను. సదరు స్థలము నా క్లయింటు స్వాధీనంలోనే వున్నది. సదరు స్థలమును గ్రంధి వెంకట శ్రీనివాస్‌రావు Regd. చేయని కారణమున గుంటూరు 4వ అదనపు సబ్ కోర్టులో O.S. 97/25 గా సివిల్ దావా వేసియున్నారు. దానిలో IA 1/25 యింజక్షన్ అర్డరు కూడా యిచ్చియున్నారు. కాని సదరు స్థలముపై కొంతమంది దౌర్జన్యంగా రావుటకు ఖాళీ చేసేవిధంగా ప్రయత్నిస్తున్నారు. అట్లు చేసిన వారిపై మా క్లయింటు తగు క్రిమినల్ మరియు సివిల్ చర్యలు తీసుకొనెదరని యావన్మందికి తెలియజేయటమైనది.

గుంటూరు
Dt: 22-5-25

Y.S. Suryanarayana
Naredla Hanumantharao
Advocates, Guntur
Cell: 96666 46998

NOTICE

IN THE COURT OF THE PRL. CIVIL JUDGE(SENIOR DIVISION):: GUNTUR
S.O.P. No. 22 / 2025

Between:
Nooney Maheswara Rao, S/o.Late Subrahmanyam, R/o. # Flat No.2A, The Park, Beside Krishna Nagar Park, Krishna Nagar, Guntur. ....Petitioner

And

1)M/s.M.R.F. Limited Rep. by its authorized Signatory having its office at 114, GREAMS Reems Road, Chennai-600006, 2)Nooney Karthik, S/o. Nitya Nandham, R/o.#4-2-91/58, Gayatri Sadan Aparment, 1st Line, Srinivasa Colony, Bapatla, Bapatla Dt.,3)Sikakulam Siva @ Siva Guru Kumari, W/o. Sikakulam Siva @ Siva Guru Kumari Prasad, R/o.#22-13-141, Nukalamma Gudi, Lalapeta, Guntur 4)Nooney Ram Devi, W/o.Late Nooney Nityanandham, R/o.#4-2-91/58, Gayatri Sadan Aparment,1st Line, Srinivasa Colony, Bapatla, Bapatla Dt. 5)Nooney Taraka Rajesh,S/o.Late Nooney Nityanandham, R/o.Flat No.419, 4th Floor, Matrix Orchid Apartment, Seri Lingampalli, Venkata Reddy Colony, Lingampalli, Hyderabad, K.V.Ranga Reddy District, Telangana-500019,6)Maturi Kamala Kumari, W/o.Late Poornachandra Rao, R/o. # 40-15/2-19/10, Vasantha Nilayam, M.V.Rao Street, Brundavanam Colony, Vijayawada-520010.

పైనెంబరు యస్.ఓ.పి.లోని పిటీషనరు వారి తండ్రి గారైన నూనె సుబ్రమణ్యంగారు జీవించియున్న కాలంలో 1వ రెస్పాండెంట్ కంపెనీ వారి వద్ద Folio No.S02123 Certificate No's 1)7241లో Distinctive No's 50749-507500 Shares:10, 2)55573లో Distinctive No's 1808900-1808904 Shares:05 & 1872887-1872887 Shares:01 3)74969లో Distinctive No's 2362881-2362884 Shares:04,4)97840లో Distinctive No's 3440788-3440787 Shares:10, 5)117987లో Distinctive No's 1671850-1671853 Shares:04, 6)155834లో Distinctive No's 2964170-2934172 Shares:03 షేర్లను కొనుగోలుచేసి మరణించిన దరిమిలా సదరు షేర్లు మొత్తమును సుబ్రమణ్యం గారియొక్క అన్ రిజిష్టర్డ్ వీలునామా ప్రకారం పిటీషనరు పొందుటకు వారసత్వ సర్టిఫికేట్ కొరకు దాఖలుచేసిన పై నెంబరు యస్.ఓ.పి.లో ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు వగైరాలు ఉన్నయెడల తెలుపుకొనవలసినదిగా కోరుతూ శ్రీ కోర్టువారు జనరల్ నోటీసు నిమిత్తం ది.30-06-2025కి వాయిదా వేసినారు. కావున అక్షేపణలు వున్నవారు వాయిదా రోజు ఉ॥గం॥10-30ని॥లకు పై కోర్టువార్ ఎదుట హాజరై వారికిగల అక్షేపణలను తెలుపుకొనగలరు. లేనియెడల శ్రీ కోర్టువారిచే మీ పరోక్షమున తీర్మానించబడును. (శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:30-06-2025.

కె.వి.ఆర్.హెచ్. ప్రసాద్, పిటీషనరు తరపు అడ్వకేట్, 2/1 రవీంద్రనగర్,గుంటూరు. సెల్: 9849084816

రోడ్డు ఆరకుండానే ఆక్రమణదారుల హడావుడి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: బృందావన్ గార్డెన్స్‌లో క్రోమా షోరూమ్ ఎదురు మూడో లైనులో సిమెంటు రోడ్డు శుక్రవారం ఉదయం వేశారు. సరిగ్గా ఆరనే లేదు. రోడ్డు పక్కన డ్రెయిన్లను ఆక్రమించుకున్నవారు హడావుడిగా కార్యకలాపాలు ప్రారంభించేందుకు సిద్ధమయ్యారు. పచ్చిగా ఉన్న సిమెంట్ రోడ్డుపై తిరుగుతూ ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌కు సంబంధించిన సామగ్రి సర్దుతున్నారు. ఇది గమనించిన స్థానికులు రూ. లక్షలు వెచ్చించి రోడ్డు నిర్మిస్తే పాడు చేస్తారా.. అని నిలదీశారు. కార్యకలాపాలు ప్రారంభిస్తే అధికారులకు ఫిర్యాదు చేస్తామని తేల్చి చెప్పారు. వారు వినకపోవడంతో.. మీరు ఈ విధంగా వ్యవహరిస్తే ఇక్కడి నుంచి పూర్తిగా తొలగించే వరకు వదిలిపెట్టబోమని హెచ్చరించడంతో ఆక్రమణదారులు వెనక్కి తగ్గారు. ఇంత జరుగుతున్నా కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎవరూ అటువైపు తొంగి చూడలేదు.


కొత్తగా వేసిన సిమెంట్ రోడ్డు, పక్కన సామగ్రి సర్దుతూ..

బహిరంగ ప్రకటన

నాక్లయింట్లు అయిన పాతగుంటూరు కాపురస్థులైన షేక్ షాజహాన్ గారి కుమారుడు హుస్సేన్ బాష మరియు బట్టా (బత్తా) సాంబయ్యగారి కుమారుడైన శివరామకృష్ణ శ్రీను ప్రసాద్ గార్ల సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా, షెడ్యూలు ఆస్తి నాక్లయింట్లు ఆథరైజ్డ్ ఆఫీసర్ కెనరా బ్యాంక్ వారి ద్వారా వేయబడిన ఇ-వేలం ద్వారా కొనుగోలుచేసి దరిమిలా రిజిష్టర్ సేల్ సర్టిఫికేట్ నెం.3743/2025 ది.07-04-2025గా నల్లపాడు రిజిస్ట్రారు ఆఫీసునందు రిజిష్టరు కాబడిన దాఖలాగా నాక్లయింట్లకు సర్వహక్కులతో సంక్రమించిన ఆస్తి అయినదనియు సదరు ఆస్తిని ఇతరులకు విక్రయించుటకు లేదా బ్యాంకుల నందు తనఖా పెట్టుటకు నిశ్చయించుకొనినారు. కావున షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవరికైననూ ఎట్టి అభ్యంతరము లైననూ ఉన్నయెడల దిగువ తెలిపిన అడ్రస్ నందు ఈ ప్రకటన తేదీ నుండి 10 రోజుల లోగా వ్రాత పూర్వకమైన ఆధారాలతో సంప్రదించగలరు.గడువులోగా ఎట్టి అభ్యంతరములు రాని యెడల నాక్లయింట్లు సదరు ఆస్తిని నిష్పేచి ఆస్తిగా భావించి తదుపరిచర్యలు చేపట్టెదరు.గడువు దాటిన పిమ్మట వచ్చు ఎట్టి అభ్యంతరములైననూ నాక్లయింట్లను బంధింపజాలవని తెలియపరచటమైనది.

షెడ్యూలు:గుంటూరు డి॥, నల్లపాడు సబ్.డి॥, లాల్‌పురం గ్రామ పంచాయితీ, హేమ్లెట్ ఆఫ్ అంకిరెడ్డిపాలెం, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన అంకిరెడ్డిపాలెం గ్రామ డి.నెం. 416/సి చ.గ.1717.23లు భూమికి హద్దులు. తూర్పు:సర్కారు డొంక, అ.110.8లు, దక్షిణం: గొల్లపూడి వీరయ్య వగైరాల ఆస్తి, అ.135.9, పడమర:గొల్లపూడి వీరయ్య వగైరాల ఆస్తి, అ. 105.6లు, ఉత్తరం: పర్వతరెడ్డి ఆంజనేయరావు ఆస్తి, అ.162.3లు.

GOVINDU SUDHA MADHURI, Advocate, Flat No:201, Hanuman Heights, Anjaneyapet 3rd lane, Amaravathi Road, Guntur,Cell:9440260307

ఆధ్యాత్మిక సేవతో ఒత్తిడి దూరం


అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న తులసి ధర్మచరణ్

గోరంట్ల: దానాలన్నింటిలో అన్నదానం మిన్న అని వేదసీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్ అన్నారు. కొత్తపేటలోని అభయ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో హనుమజ్జయంతి మహోత్సవాల్లో శుక్రవారం వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేదపండితులు ఆయనకు ఆశీర్వచనాలు అందించారు. తులసి ధర్మచరణ్ మాట్లాడుతూ దైవ కార్యక్రమాల్లో పాల్గొంటే ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చన్నారు. దేవాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలన్నారు. కార్యక్రమాల్లో పోతురాజు రామకృష్ణ, పోతురాజు శ్రీనివాసరావు, పోతురాజు చంద్రశేఖర్, డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్, తోట రంగారావు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ వాహనాల రద్దు తగదు


నిరసన తెలుపుతున్న డ్రైవర్లు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వం రేషన్ వాహనాలను రద్దు చేయడం తగదని వాహనాల డ్రైవర్లు పేర్కొన్నారు. వాహనాలను రద్దు చేయడం వల్ల తమ కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. స్తంభాలగరువులోని వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద నుంచి కలెక్టరేట్ వరకు శుక్రవారం ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించారు. అక్కడి నుంచి ర్యాలీగా రేషన్ వాహనాల డ్రైవర్లు బయల్దేరారు. అనుమతి తీసుకోకుండా ప్రదర్శనలు చేస్తే కేసులు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరించారు. దీంతో రేషన్ వాహనాల డ్రైవర్లు అక్కడే నిరసన తెలియజేసి వెళ్లిపోయారు.

క్రైస్తవుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి


సంఘీభావం తెలుపుతున్న రాజసుందరబాబు, సంఘాల నాయకులు

బ్రాడీపేట: క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని ఆల్ ఇండియా క్రిస్టియన్ యూత్ అసోసియేషన్(ఐక్య) వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ గోళ్ల మూడి రాజసుందరబాబు తెలిపారు. లాడ్జికూడలిలోని ఎల్ఈఎం పాఠశాల ప్రాంగణంలో పాస్టర్ ప్రవీణ్ పగడాల సంస్మరణ సభ శుక్రవారం జరిగింది. రాజసుందరబాబు మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ మరణంపై ఉన్నత స్థాయి విచారణ కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి పలు వినతులు ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నగరాల్లో క్రైస్తవ సమాధులకు భూ సమస్య ఎక్కువగా ఉందని, దీనిపై ప్రభుత్వం స్పందించాలన్నారు. దేశంలో దైవ సేవకులకు పాస్టర్ ప్రవీణ్ ఆదర్శప్రాయుడన్నారు. ముందుగా ప్రార్థనా కార్యక్రమాన్ని ఉమ్మడి గుంటూరు జిల్లా పాస్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు ఆరుమళ్ల మార్కు నిర్వహించారు. ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి ఆర్‌సీఎం, ఏఈఎల్‌సీ, బాప్టిస్ట్, సీఎస్ఐ, యూపీఫ్, ఈపీఎఫ్, జీపీఎఫ్ తదితర సంఘాల ప్రతినిధులు హజరయ్యారు. కార్యక్రమంలో క్రైస్తవ హక్కుల పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు మద్దు ప్రేమ జ్యోతిబాబు, ఫాదర్ పూదోట చిన్నయ్య, రత్నశ్రీ, పెద్దసంఖ్యలో క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారు.

నూరు శాతం చెత్త సేకరించాల్సిందే

నగరపాలక సంస్థ: నగరంలోని ప్రధాన మురుగుకాలువల్లో పూడిక తీత పనులు వేగవంతం చేయాలని జీఎంసీ కమిషనర్ శ్రీనివాసులు ఆదేశించారు. శుక్రవారం ఆయన శాంతినగర్, రత్నపురికాలనీ, ముత్యాలరెడ్డినగర్ ప్రాంతాల్లో పర్యటించి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ప్రజారోగ్య కార్మికులు తమకు కేటాయించిన ఇళ్ల నుంచి నూరు శాతం చెత్త సేకరించాలని స్పష్టం చేశారు. ప్రతిరోజు చెత్త ఏ సమయంలో సేకరించేదీ ప్రజలకు కార్మికులు, కార్యదర్శులు అవగాహన కల్పించాలన్నారు. పర్యటనలో ఏసీపీ రెహ్మాన్, డీఈఈ రమేష్ బాబు, సర్వేయర్ లక్ష్మీనారాయణ, ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక, ప్రజారోగ్య అధికారులు పాల్గొన్నారు.


కాలువలో పూడిక పరిశీలిస్తున్న కమిషనర్ శ్రీనివాసులు

(c) eenadu